వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 13, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## మహిళల ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్న కేసీఆర్



16లో.. మంత్రి దయాకర్‌రావు



# అయోమయంలో.. అన్నదాత

- బకాయి వడ్డీలు చెల్లిస్తేనే మాఫీ
- నిధుల చెల్లింపులు
- సమగ్ర సమాచారం లేదని చేతులెత్తేస్తున్న బ్యాంకర్లు




### మాఫీ నిధులను దారి మళ్ళిస్తున్న బ్యాంకులు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :

ప్రభుత్వం వ్యవసాయ రైతాంగానికి ఉపశమనం కల్పించాలనే బృహత్కర లక్ష్యంతో రుణమాఫీకి పచ్చజెండా ఊపింది.కాగా బ్యాంకర్లు మాత్రం వాత పెట్టి వెన్న పూస్తున్నారు. దశాబ్ద కాలం నాటి వడ్డీ బకాయిలు చెల్లిస్తేనే మాఫీ నిధులు జమ చేస్తామని నిర్మొహ మాటంగా తేల్చి చెప్పున్నారు. ఉదాహరణకు ఒక రైతు డిసెంబర్ 11, 2018లోపు లక్షలోపు పంట రుణం పొంది మాఫీ జాబితాలో అర్హత పొందారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వ రుణమాఫీ చేస్తుందని ఆశతో తీసుకున్న రుణాలను

2వ పేజీలో...



# బోనస్.. బోగస్

- తునికాకు తేని వారికి కురిసిన లక్షలు
- ఆకు సేకరించిన కూలీలకు మొండిచెయ్యి
- ఏజెన్సీ గ్రామాలలో బోనస్ డబ్బుల కలకలం
- అటవీశాఖలోనే జరిగిన అవకతవకలు
- ఆందోళన చెందుతున్న పేద కూలీలు

మేడారం, ప్రభాతవార్త : ఏం మాయ చేశారో కానీ మురిపిస్తున్న బోనస్ డబ్బులు అటవీ శాఖలో జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. నర్సింగాపురం, చెల్లాపురం, వీరాపురం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని దామరతోగు, గుండాల, శాయినిపెల్లి, ఏటూరునాగారం మండలంలోని కన్నాయిగూడెం, ఎక్కెల గ్రామాలలోని మగవాళ్ళకు, మహిళలకు అకౌంట్‌లలో రూ.70వేల నుండి రూ.1.5లక్షలు పడ్డాయి. స్వయంగా వాళ్ళే పక్కింటి వాళ్ళతో చెప్పున్నారు.

2లో..

## రైతులకు రుణాల మంజూరు వేగవంతం చేయాలి




ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, ప్రభాతవార్త : రైతులకు పంట రుణాలు వేగవంతం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం డిసిసి, డిఎల్‌ఆర్‌సి సమావేశం బ్యాంకు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట రుణమాఫీ కింద 2018 లో 2509 మంది రైతులకు 124.44 కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని అన్నారు.

16లో..

## ఇజియస్‌లో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం..

- గణపురంలో ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక
- డిఆర్‌డిఓ పీడి పురుషోత్తం రావు...



16లో..

## ప్రభుత్వం సహకారం అందిస్తున్నా లక్ష్యసాధనలో వెనుకడుగు

- రైతుల అవసరాలను గుర్తించాలి
- మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధిలో పోటీపడాలి
- ఎఫ్‌పిఓల సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా



8లో..

# అయోమయంలో అన్నదాత

(మొదటి పేజీ తరువాయి..)

సదరు రైతు చల్లించకపోవడంతో తీసుకున్న రుణానికి డబుల్ వడ్డీ కావడంతో బ్యాంకర్లు బకాయి వడ్డీలు చెల్లిస్తేనే రుణమాఫీ వచ్చిన నిధులు చెల్లిస్తామని మొండికేస్తుండడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన రుణమాఫీ నిధులను బకాయి వడ్డీల చెల్లింపులకు రైతుల ప్రమేయం లేకుండానే బ్యాంకులు దారి మళ్లింపులు చేస్తున్నారు. ఇదేమిటని కొంతమంది రైతులు ప్రశ్నిస్తే బకాయి వడ్డీలను పూర్తిగా చెల్లిస్తే తిరిగి మాఫీ నిధులను మీ ఖాతాల్లో జమ చేస్తామని నిర్మొహమాటంగా తేల్చి చెపుతుండటంతో వ్యవసాయ రైతాంగం దిక్కుతోచని స్థితిలోసుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం బ్యాంకర్ల తప్పిదాలతో అనేక గందర గోళ పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. వాస్తవంగా రుణమాఫీ నిధులను సెప్టెంబర్ రెండో వారంలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఇది ఇలా ఉంటే ఏ రైతు డిసెంబర్ 11, 2018లోపు రుణమాఫీ కింద అర్హత సాధించారో స్పష్టమైన జాబితాలు తయారు చేయాలని పలుమార్లు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి క్షేత్రస్థాయిలోని బ్యాంకుల సిబ్బందికి మార్గదర్శకాలను జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. బ్యాంకుల్లో చేసిన తప్పిదాలతో అనేక మంది రైతుల రుణమాఫీ నిధులు తిరిగి వెళుతున్నాయే తప్ప రైతుల ఖాతాల్లో జమకు నోచుకోక అనేక మంది రైతులు రుణమాఫీ నిధుల కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగుతున్న పట్టించుకొని నాధుడే కరువయ్యారని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీకి ఎంతమంది అర్హత సాధించారో, సదరు రైతుల వివరాలు, ఖాతాల వివరాలను, ఆధార్ కార్డు వివరాలను నివేదించాలని ఆదేశాలు జారీ చేసిన తప్పుడు గణాంకలతో కూడిన వివరాలను పంపడంతో పాటు రైతుల వివరాలను సైతం పూర్తిగా సేకరించి పంపకుండా చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు రైతుల రుణమాఫీ జాబితాలు పంపే సమయంలో బ్యాంకు ఖాతాలు ఒక రకంగా మాఫీ నిధులు జమ అయ్యే సందర్భంలో మరో ఖాతాలు ఉండడంతో మాఫీ నిధులు జమకు నోచుకోక అనేక మంది రైతులవి తిరిగి వెళ్ళిపోతున్నాయి. గత 25 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల ఆలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో తీవ్ర గందరగోళ వాతావరణమునకు దారి తీస్తుంది. రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు.

కొందరు రైతులు లోన్ బకాయి ఉండొద్దనే ఉద్దేశంతో డబ్బులు పూర్తిగా కట్టేశారు. ఇలా డబ్బులు కట్టినప్పుడు ఆ లోన్ అకౌంట్ క్లోజ్ చేయాల్సి ఉంటుంది. ఇలా ఉండగా మీ అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు జమ చేశాం అని మెసేజ్ వచ్చింది. దీంతో ఆశగా వెళ్లి బ్యాంకు మేనేజర్‌ను అడిగితే లోన్ అకౌంట్ క్లోజ్ ఉందని, ఫలితంగా వచ్చిన డబ్బులు తిరిగి పోయాయని, వెల్లడిస్తుండడంతో అనేకమంది రైతులు నెత్తి నోరు బాదుకుంటున్నారు. కొన్ని బ్యాంకులు రెన్యూవల్ క్రాప్ లోన్ అకౌంట్లను మార్చుడం, లోన్ రికవరీ కోసం రైతుల వెంటపడి పైసలు కట్టించుకున్న బ్యాంకులు. మళ్లీ లోన్ ఇచ్చేటప్పుడు పాత అకౌంట్ క్లోజ్ చేసి, కొత్త అకౌంట్ మీద లోన్ ఇవ్వడం, కొంతమంది రైతుల అకౌంట్లు ఇన్ యాక్టివ్ కావడంతో ఈ సమస్య ప్రధానంగా తలెత్తింది. దీంతో డబ్బులు జమకాక రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా రెన్యూవల్ చేసుకుంటే ఎన్నేండ్లయిన అకౌంట్‌లు యాక్టివ్‌గా ఉంటాయి. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే భరోసాతో చాలా మంది రైతులు రెన్యూవల్ చేసుకునేందుకు ముందుకురాలేదు. ఫలితంగా ఇలాంటి అకౌంట్లన్నీ ఇన్ యాక్టివ్ అయ్యాయి. అలాగే కొన్ని బ్యాంకులు ప్రతి మూడేండ్లకు, కొన్ని ప్రతి ఐదేండ్లకు రెన్యూవలో చేసిన క్రాప్లోన్ అకౌంట్లను మారుస్తున్నాయి. రెన్యూవల్ చేసుకునేందుకు వచ్చినా పాత లోన్ అకౌంట్‌ను తప్పనిసరిగా క్లోజ్ చేసుకుని, కొత్త అకౌంట్ ద్వారాలోను తిసుకోవాల్సి వచ్చింది. ఇలా కూడా చాలా మంది అకౌంట్లు కోజ్ అయ్యాయి. దీనికి తోడు రైతుబంధు తరహాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా బ్యాంకర్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం తొలి విడత మాఫీ చేసిన 25 వేల లోపు రుణాలు పొందిన అనేక మంది రైతుల నిధులు అందక నాలుగేళ్లుగా నిరీక్షణ చేసిన నేటికి ప్రభుత్వం మాఫీ చేసిన రుణాల జాబితాల్లో కూడా పేర్లు గల్లంత కావడంతో లబోదిమంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను జమ చేసే సందర్భంలో సదర్ ఖాతాల్లో క్లోజ్ చేసి ఉండడంతో సంబంధిత రైతులకు రుణమాఫీ నిధులు ఫలానా లోన్ అకౌంట్‌కు జమ చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్లకు సంక్షిప్త సమాచారం ప్రభుత్వం నుంచి వెళ్లినప్పటికీ బాధిత రైతుల ఖాతాల్లో జమ నోచుకోవడంతో బ్యాంకర్ల నిలదీస్తే సరి అయిన సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్నారు.

# బోనస్ .. బోగస్

(మొదటి పేజీ తరువాయి..)

తోటి గ్రామస్తులతో కనివిని ఎరుగని తరహాలో కొందరి అకౌంట్‌లలో లక్షలు పడుతున్నాయి. బ్యాంకు అధికారులే విస్మయం చెందుతున్నారు. చేసేది ఏమీలేక అకౌంట్‌లలో డబ్బులు తీసి లబ్ధిదారులకు పంచుతున్నారు. తునికా బోనస్ డబ్బులు రాని వాళ్ళు వేలమంది ఉన్నారు. ఒక పీడ కల నుండి ఇంకా తేరుకోలేకపోతున్నారు. ఏ గ్రామంలో చూసినా తునికాకు బోనస్ డబ్బుల చర్చలే కనిపిస్తున్నాయి. వినిపిస్తున్నాయి. ఏ హోటల్‌కు వెళ్ళినా .. బస్టాండ్‌లలో సైతం షాపులలో సరుకుల కోసం వెళ్ళిన వాళ్లకు బోనస్ డబ్బులు పడ్డాయని, సంబురపడుతూ చెప్తున్నారు.

**తమది కాదు .. కళ్ళదార్లే మాయే ..**

బోనస్ డబ్బుల మాయ తమది కాదని, గ్రామంలో కళ్ళదార్లపైనే ఉందని, వాళ్ల చేసిన తప్పిదమేనని, వాళ్ళు ఏ మాయ చేశారో జాబితాను రేంజ్ కార్యాలయానికి పంపించారు. దాని ప్రకారంగానే బోనస్ డబ్బులు పడుతున్నాయి. అటవీ శాఖలో ఎవ్వరు ఏం చేసింది ఉండదు. తునికాకు కోయని వాళ్ల పేర్లు మాకు ఏ విదంగా తెలుస్తాయి. కళ్ళదార్లను గట్టిగా నిలదీయండి అప్పుడు ఈ బాగోతం బయటపడుతుంది. తునికాకు సేకరణలో కూలీల పేర్లు కార్డులపై రాసేది కళ్ళదార్లే. కాబట్టి వాళ్లనే అడగండి గ్రామాల వారికి వాళ్ళకు ఏ గ్రామంలో ఎవరైతే అనుకూలంగా ఉంటారో వాళ్ళు చెప్పినట్లుగా వింటారు.

వాళ్ల పేర్లను కూలీల జాబితాలో చేర్చారు. అదే జాబితాను అటవీ శాఖ బీట్, సెక్షన్ అదికారులకు ఇస్తే రేంజర్ ఆఫీసులో కంప్యూటర్‌లలో పొందుపరచడం జరిగింది. ఇదే జాబితాను జిల్లాలోని డీఎఫ్‌వో కార్యాలయానికి అక్కడి నుండి హైద్రాబాద్‌కు పెద్ద అధికారుల దృష్టికి పంపించారు. దీని ప్రకారమే కేంద్రం విడుదల చేసిన కోట్ల నిధులను నేరుగా కూలీల అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారు. దీనికి ఎవ్వరూ పరేషన్ కావొద్దు .. ఆందోళన పడవద్దని .. తెలిసిన అటవీ శాఖ అధికారులు కూలీలతో అంటున్నారు. మంగళవారం రోజున తాడ్వాయి, పసరా, ఏటూరునాగారం రేంజ్ కార్యాలయాలను బోనస్ రాని కూలీలు ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శిగా వల్లోజి శ్రీనివాసరావు

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శిగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంలో అదనపు అధిగారిగా పనిచేస్తున్న వల్లోజి శ్రీనివాసరావును నియమి స్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.శ్రీనివా సరెడ్డి తెలిపారు. మంగళవారం ప్రచార కార్యదర్శిగా నియమితులైన వల్లోజి శ్రీనివాసరావుకు నియామకపత్రం అందించారు.

ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌కె.జానిమియా, ఖమ్మం పట్టణ అధ్యక్షులు నయింపాషా, కోశాధికారి శేషు ప్రసాద్, సంజయ్,మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, సుధారాణి, కృష్ణకుమారి, మంజుల,శారద, లావణ్య, వెంకన్న, రామకృష్ణ,సాధిక్ అలీ, నరేష్, సుమంత్, శంకర్, రాజు అభినందనలు తెలిపారు.

# నగరంలో మంచినీటిపైపుల లీకేజీలు

## మరమ్మత్తులకు ధ్వంసం అవుతున్న రోడ్లు..

## కలుషితమవుతున్న పట్టించుకోని బల్దియా అధికారులు

**ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్:**

గ్రేట్ వరంగల్ మహానగరంలో పలు డివిజన్లలో ఎటు చూసినా మంచినీటి పైపు లీకేజీలు. అసలే సీజనల్ వ్యాధుల కాలం ఇది. నగరంలో జలుబు, దగ్గు, విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ ఆస్పత్రుల్లో చూసినా క్యూ కడుతున్నారు. ఈ పరిస్థితుల్లో నగరంలో పారిశుధ్యం కూడా అంతంత మాత్రంగా ఉంది. గతంలో మిషన్ భగీరథ పేరుతఓ మెయిన్ రోడ్లే కాకుండా నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అనేక కాలనీలో రోడ్లు ధ్వసం కాబడానడయి. కొన్ని చోట్ల వాటిని మరమ్మతు చేయడమే మరిచిపోయారు. ఇటీవల 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ నుంచి దేశాయిపేట్ మెయిన్ రోడ్డు మీద గత కొంతకాలంగా మంచినీటి పైపు లీకేజీ కారణంగా మంచినీరు కలుషితమతున్న బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి చొరవతో స్పందిచిన బల్దియా అధికారులు సిబ్బంది సాయంతో లీకేజీ అవుతున్న చోట మంగళవారం ఉదయం రోడ్డు మధ్యలో జేసీబీతో తవ్విపైపు లైన్ మరమ్మతు రాత్రి వరకు చేపట్టారు. దీంతో దేశాయిపేట మెయిన్ రోడ్డు తవ్వడంతో ఇటీవల వేసి రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా నగరంలో మిషన్ భగీరథ మంచినీటి పైపు లైను కోసం తవ్విన గుంతలతో కూడలిలోనే కాక పలుచోట్ల మంచినీటి పైపులు లీకేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నగరంలో పలు చోట్ల లీకేజీ అవుతున్నా బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా వాహనదారులు పిల్లలను స్కూల్‌కి తీసుకెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాక మంచినీటి పైపుల లీకేజీలు, మురుగు కాలువ నీటితో కలవడంతఓ మంచినీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. నీటి నిల్వలో దోమలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఇబ్బందులు గుర్తించి అధికారులు మంచినీటి పైపుల లీకేజీలకు శ్వాశత మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ః**

ప్రజాస్వామ్యంలో పవిత్రమైనది, ఎంతో విలువైనది ఓటు హక్కు అని, 18సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన యువతి యువకులు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. మంగళవారం ఎస్ఆర్ అండ్ బి జీఎన్ఆర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం స్పెషల్ సమ్మరి రివిజన్ జరుగుతున్నట్లు ఈ నెల 19వరకు ఓటు హక్కును ధరఖాస్తుకు అవకాశం ఉన్నట్లు ఆయన అన్నారు.

ఇంకనూ ఓటరుగా నమోదు కాని వారుంటే, వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తమ మొబైల్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ డౌన్‌లోడు చేసుకోవాలని, ఇదివరకు నమోద్తై, ఓటు హక్కు పొందిన వారు తమ ఓటు ఉందో... లేదో... చెక్ చేసుకోవాలని, ఒకవేళ లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని అన్నారు. వచ్చే 1 అక్టోబర్ నాటికి 18సంవత్సరాలు నిండువారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఓటరుగా నమోదుకు పోర్టల్ మీ సేవ లేక ఫారం-6 ద్వారా ధరఖాస్తు ఫారాలు కళాశాలల్లో అందుబాటులో ఉంచినట్లు, అధ్యాపకులు ఈ దిశగా తమ కళాశాలలో అర్హతగల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరిశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకిరుల్లా, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ సీహెచ్ స్వామి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కెరియర్ గైడెన్స్‌పై అవగాహన

## అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్

**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ః**

ప్రభుత్వ గిరిజన పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు జిల్లాలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కేరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ వెరిజన్ కంపెనీ నిర్మాణ్ సంస్థ రూపొందించిన మొబైల్ వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వరకు కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక అవగాహన కల్పించేందుకు వాహనం గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యాసంవత్సరం పూర్తి అయిన తర్వాత ఎంచుకోవాల్సిన మార్గాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణరెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఓ తిరుమలరావు, సీనియర్ కౌన్సిలర్స్ కె కలింగ, ఎం సాయిబాబా, సీహెచ్ ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గాలి కావాలని.. గాలిలో కలిసిన నిండు ప్రాణం

## విద్యుత్ ఘాతానికి మృతి చెందిన సౌందర్య

కొత్తగూడ సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)

ఫ్యాన్ గాలి కావాలని..గాలిలో కలిసిన పులుసం సౌందర్య(26) నిండు ప్రాణం కోల్పోయిన సంఘటన కొత్తగూడ మండలంలో జంగవానిగూడెం గ్రామపంచాయితీలో విద్యుత్ ఘాతానికి సోమవారం రాత్రి మృతి చెందిందని సౌందర్య తల్లిదండ్రులు పులుసం సాంబయ్య, చంద్రమ్మలు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.సోమవారం రాత్రి ఇంట్లో మంచం వేసుకొని నిద్రించే సమయంలో గాలి కావాలని ఇంట్లో ఉన్న టేబుల్ ఫ్యాన్‌ను పెట్టుకోగా గాలి సరిగా తన వైపు రాకపోవడంలో ఫ్యాన్ ను పట్టుకొని తన వైపు తిప్పుకుంటుంటే ఒక్కసారిగా విద్యుత్ షాక్ గురై పడిపోవడంతో ఇంట్లో అన్నం తింటున్న అన్నయ్య సాగర్ ఏదో ఒక శబ్దం వచ్చిందని చూడగానే చెల్లి సౌందర్యపై ఫ్యాన్ పడిఉండడంతో వెంటనే ఫ్యాన్ ప్లగ్ తీసి ఆమే చాతిపై భాగా ఒత్తిడి చేసినా,నోట్లో నోరుపెట్టి గాలి ఊదగా రెండు సార్లు ఊపిరి పీల్చుకొని ప్రాణం విడవడంతో ఒక్కసారిగా ఎదిగిన బిడ్డ ప్రాణం పోయేసరికి తల్లిదండ్రులు,తమ్ముడు సతీష్, అన్నయ్య సాగర్‌లు శోకసముద్రంలో ఉన్నారు.ఏడ్పు విన్న చుట్టు ప్రక్కల ప్రజలు అయ్యో సౌందర్య ఎంతపని చేసుకున్నావంటూ కంటతడి పెట్టారు.ఇది తెలుసుకున్న ఎస్సై నగేష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# 202 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యంను జనగామ మండలం యశ్వంతాపూర్ సమీపంలో పట్టుకున్న సంఘటన మంగళవారం జరిగింది. సంఘటనకు సంబంధించి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ టాస్క్‌ఫోర్ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ధర్మసాగర్ మండలం చిన్న పెండ్యాల శివారు తాటికాయల గ్రామానికిచెందిన తాడేటి గుగులయ్యకు చెందిన పాత రైస్ మిల్లులో రేషన్ బియ్యం నిల్వ చేశారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన హైతు క్రిష్ణతో గుగులయ్య ఒప్పందం కుదుర్చుకుని 202 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను ఏపీ 07టీడీ 02 39నంబరుగల లారీలో మంగళవారం తరలిస్తుండగా వక్కా సమాచారంతో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా జనగామ మండలం యశ్వంతాపూర్ సమీపంలోని క్రిస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా లారీతోపాటు డ్రైవర్ బానోతు బాల్యను అదుపులోకి తీసుకుని చంపక్‌హిల్స్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. అక్కడ బియ్యం అన్‌లోడ్ చేసి ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ వి.శ్రీధర్‌రెడ్డి ఆధీనంలో ఉంచినట్లు తెలిపారు. డ్రైవర్‌తోపాటు గుగులయ్య, క్రిష్ణ ముగ్గురిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. దాడులలో వరంగల్-ఖమ్మం ఏరియా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ బాలకోటి, టాస్క్‌ఫోర్స్ విజిలెన్స్ సివిల్ సప్లయి ఓఎస్‌డీ ప్రభాకర్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ బి.అనిల్‌కుమార్, అగ్రికల్చర్ విజిలెన్స్ ఆఫీసర్ ఎ.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, ఎస్ఐలు కృష్ణ, జంగయ్య, కానిస్టేబుల్ ఎం.శ్రీనివాస్, సివిల్‌సప్లయ్ డీటీలు ఇట్టబోయిన శ్రీనివాస్,గుగులోతు దేవ, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



# తాహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ చోరీ

## నిందితుడిపై కేసు నమోదు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)

చెన్నారావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న కంప్యూటర్‌ను చోరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ మంగళవారం తెలిపారు.ఎస్ఐ కథనం మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది రోజువారీ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిపోయారు.తిరిగి మంగళవారం ఉదయం కార్యాలయం తాళాలు తెరిచి చూడగా డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్ అపహరణకు గురైంది.అర్జున స్వామి ఇట్టి విషయమై ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటనా స్థలానికి విచ్చేసి తహసీల్దార్ కార్యాలయంలోని సిసి కెమెరాలు చూసి తమదైన శైలిలో విచారణ చేసి చోరీకి పాల్పడిన రాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని చోరీకి గురైన కంప్యూటర్‌ను అధికారులకు అప్పగించి నిందితుడు రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.సాక్షాత్తు పోలీసు స్టేషన్‌కు సమీపంగా ఉన్న తాసీల్దార్ కార్యాలయంలో చోరీ జరగడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నాయి.రాత్రి పూట పోలీసుల గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.





### తీర్థయాత్రలకు వెళ్లొచ్చేసరికి ఇల్లు గుల్లా..

ఇదిలా ఉండగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గుల్లపల్లి రమేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం తీర్థయాత్రలకు వెళ్లి సోమవారం ఇంటికి వచ్చారు.ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులకు తలుపులు పగులకొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది.అందులో ఉన్న 3 తులాల బంగారం, 30 తులాల వెండి, 30 వేల రూపాయల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు బాధితులు తెలిపారు.ఇట్టి విషయమై బాధితుడు రమేష్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.ఈ విసయం తెలుసుకున్న నెక్కొండ సిఐ హతీరాం గ్రామానికి చేరుకుని క్లూస్ టీమ్ సహాయంతో దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి స్థానికుల నుండి ఈ ఘటనపై ఆరా తీశారు.

# బ్యాంకును మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

నర్సంపేట, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)

నర్సంపేట పట్టణంలోని ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ బ్యాంకు మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న భైరిశెట్టి కార్తీక్‌ను అరెస్టు చేసినట్లు స్థానిక సిఐ రవికుమార్ తెలిపారు.మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.వరంగల్ పట్టణం కరీమాబాద్‌కు చెందిన కార్తీక్ 2016లో నర్సంపేట పట్టణంలోని ఐసీఐసీఐ బ్యాంకులో ఉద్యోగిగా చేరారు.నమ్మకంగా విధులు నిర్వహిస్తూ బ్యాంకు నందు గోల్డ్ లోన్ సెక్షన్‌కు సంబంధించిన అంశాలను ఇతడే చూసేవాడు.గత 6 సంవత్సరాల కాలంలో ఖాతాదారుల గోల్డ్‌లోన్‌కు సంబంధించిన రూ.8 కోట్ల 65 లక్షల 78 వేల 953లు బ్యాంకును మోసం చేసి అట్టి డబ్బులను ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడి డబ్బులన్నీ పోగొట్టుకున్నాడు.ఈ కార్తీక్ 5 పద్ధతులను ఉపయోగించి ఈ డబ్బులన్నింటిని వాడుకున్నారు.128 మంది ఖాతాదారులకు చెందిన ఇట్టి డబ్బును తన సొంతానికి వాడుకొని మోసం చేశాడని ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు.బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇతనిని స్థానిక బస్టాండు సమీపంలో పట్టుకొని విచారించగా బ్యాంకును మోసం చేసినట్లు ఒప్పుకున్నాడు.డబ్బుల స్వాహాలో ఎవరిదైన పాత్ర ఉందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని నిందితుని రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. సిఐతో పాటు ఎస్సై రవి సమావేశంలో పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



పర్వతగిరి, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)

పర్వతగిరి మండలం చెరుకుమ్మ తండాలో మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటో శ్రీనివాస్ నాయక్. మృతుడు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చురుగ్గా పార్టీలో పని చేసేవాడని వారి మృతి గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని శ్రీనివాస్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ వారి పిల్లల చదువుల కోసం పార్టీ పరంగా ఆదుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లెడ సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, చెరుకొమ్ము తండా గ్రామపటి అధ్యక్షులు బొసింగ్ దౌలత్ నగర్ అధ్యక్షులు కత్తుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఐలయ్య, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కోసం రామచందర్,రావూరి మాజీ సర్పంచ్ వేముల వీరన్న, సోమవారం ఎంపీటీసీ సరోజన లక్ష్మి నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్12, (ప్రభాతవార్త)

మండలంలోని పర్వతగిరి గ్రామంలో గుండె పోటుతో వ్యక్తి మరణించిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పర్వతగిరి గ్రామానికి చెందిన పిడుగు జనార్ధన్(49)తన మనవడి పుట్టినరోజు వేడుకలను సోమ వారం బందుమిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకున్నాడు. నేడు వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలం వద్దకు వెళ్లిన క్రమంలో గుండె పోటు రావ డంతో చుట్టూప్రక్కల వారు చూసి 108ద్వారా మహబూ బాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అతనికి బార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



## మార్కెట్ కమిటి చైర్మన్‌గా నిప్పాని హైమావతి

పరకాల,(ప్రభాతవార్త):

పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్,వైస్ చైర్మన్‌లతో పాటు 14 మంది డైరెక్టర్‌లతో కొత్త పాలకవర్గాన్ని నియమిస్తూ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ డిపార్ట్‌మెంటు కార్యదర్శి ఎం రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు.పరకాల శాసన సభ్యుడు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా మంగళవారం పాలకవర్గ సభ్యులు ఉత్తర్వులు అందుకున్నారు.చైర్మన్‌గా నిప్పాని హైమావతి,వైస్ చైర్మన్‌గా మారపల్లి నందం,డైరెక్టర్‌లుగా నల్లా రాజిరెడ్డి, దేవునూరి సతీష్ కుమార్,ఐలు రమేష్, కూనాటి శ్రీరాధ్ రెడ్డి,పోచంపల్లి రఘుపతి,అడప రాజు, తిప్పర్తి ప్రశాంత్,ఈర్ల పాప, మినపాల బాబురావు,సూరినేని స్వామి రావులను డైరెక్టర్‌లుగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.



# ఏఐవిఎఫ్ విశ్వకర్మ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్(ఏఐవిఎఫ్) కాటారం మండల అధ్యక్షుడు వంగల దేవేంద్రా చారి ఆధ్వర్యంలో గారెపల్లి శ్రీ అయ్యప్ప స్వామి ఫంక్షన్ హాల్లో మంగళవారం విశ్వకర్మ మహిళల సమక్షంలో నూతన ఏఐవిఎఫ్ విశ్వకర్మ మహిళ కాటారం(గారెపల్లి) గ్రామ సంఘాన్ని విశ్వకర్మ మహిళలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలుగా కట్ల రూపాలక్ష్మీ, అధ్యక్షురాలుగా నర్సింగోజు సరిత, ఉపాధ్యక్షు రాలుగా కందాల నవ్య, ప్రధాన కార్యదర్శులుగా కనవోజుల రజిత, కోశాధికారిగా గౌరోజు సుజాత, జాయింట్ సెక్రటరీగా గణముక్కల అం జలి, విశ్వకర్మ కో-ఆర్డినేటర్గా మడుప దివ్యశ్రీ, పోలోజు కళ్యాణి, ప్రచార కార్యదర్శులుగా గౌరోజు స్వప్న, ముఖ్య సలహదారులుగా చోల్లేటి సరోజన, ఎదులాపురం సౌజన్య, సహాయ



కార్యదర్శిరాలుగా కాగితపు విజయలక్ష్మీ, కార్యవర్గ సభ్యులుగా కొండపర్తి శ్రీలత, నూతి సౌందర్య, రామగిరి శ్రీదేవి, విశ్వకర్మ మహిళ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని, విశ్వకర్మ మహిళ సంఘం బలోపేతానికి కృషి చేస్తామిని, విశ్వకర్మ హక్కుల సాధనకై పోరాడతామని అన్నారు. నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను పూర్తి స్థాయిలో విశ్వకర్మ మహిళ కమిటీ కోసం పాటు పడతామని తెలిపారు. బాధ్యతలను అప్పగించిన ఏఐవిఎఫ్ ఫౌండర్స్ కె.రాజేశ్వరి దేవి, జైన్ కుమార్ విశ్వకర్మ, జాతీయ గౌరవ అధ్యక్షులు కె.యం.కిరణ్ కుమార్, జాతీయ మహిళా అధ్యక్షురాలు దివ్య ఎంపీ, జాతీయ సెక్రటరీ జగదీష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో దెంచనాల సరోజన, పంచకోటి లక్ష్మీ, ఎలేశ్వరం ఉమాదేవి, విజయగిరి రజిత, ఎదులాపురం అనూష, అంగడి భాగ్య, అట్కా పురం రజిత, వసంతవాణిలు పాల్గొన్నారు.




## తహశీల్దార్ను ఆహ్వానించిన ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు

మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 12, ప్రభాతవార్త




నేడు జరిగే ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి మహదేవపూర్ తహశీల్దార్ లక్ష్మీ రాజయ్యను మంగళవారం కాళేశ్వరం దేవస్థాన ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు ఆహ్వానించారు. మహదేవపూర్ మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర -ముక్తీశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయినా శుభానంద దేవి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి మహదేవపూర్ తహశీల్దార్ లక్ష్మీరాజయ్యని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందించి, కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను కాళేశ్వర దేవస్థాన చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు అందజేశారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు

కాటారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఈనెల 15, 16న మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని కాటారం మండల విద్యాధికారి దేవా నాయక్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన గురుకుల బాలుర కళాశాలలో నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో 67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్జిఎఫ్ఐ) మండల స్థాయి క్రీడా పోటీలను ఈనెల 15, 16తేదీలలో కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళశాల మైదానంలో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. యు/14, యు/17 బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో టోర్నమెంట్ అండ్ సెలక్షన్స్ను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు స్టడీ, కండక్ట్ సర్టిఫికెట్లను తీసుకొని 15వ తేదీ ఉదయం 9గంటల లోగా మండల కో-ఆర్డినేటర్ పిడి మంతెన శ్రీనివాస్కు రిపోర్ట్ చేయాలని కోరారు. యు/14బాలురు కబడ్డీకి 51కేజీల లోపు, యు/14బాలికలు కబడ్డీకి 48కిలోల లోపు, యు/17 బాలురు కబడ్డీకి 55కిలోల లోపు, యు/17 బాలికలు కబడ్డీకి 55కిలోల లోపు ఉండాలని సూచించారు. వివరాలకు మంతెన శ్రీనివాస్, పిడి, సెల్ : 9951421678, గంగారం పిఈటీ ఏ.రాధ, సెల్ : 7337439849లను సంప్రదించాలని మండల విద్యాధికారి దేవా నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు.

## రజక సంఘం నూతన కమిటీ ఏర్పాటు

-గౌరవ అధ్యక్షునిగా పున్నం రాజయ్య

కాటారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని రజకులంతా సమావేశమై రజక సంఘం కాటారం గ్రామ పంచాయతీ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా పున్నం రాజయ్య, అధ్యక్షునిగా నర్సయ్య, ఉపాధ్యక్షునిగా గుండ్లపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శిగా పైడాకుల మహేందర్, కోశాధికారిగా పున్నం శంకర్, ప్రచార కార్యదర్శిగా పున్నం సతీష్, ముఖ్య సలహాదారులుగా కళ్లగుంట సురేష్, మూసాపురి ఐలయ్య, సభ్యులుగా పెనుగొండ అంజయ్య, శ్రీనివాస్, సమ్మయ్య, శ్రీరాముల మల్లయ్య, పైడాకుల సురేష్, కళ్లగుంట వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, పున్నం రాంచంద్రం, వెంకటస్వామి, సురేష్, మహేష్, రాహుల్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

-జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రద



మహాముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రద డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కోరుతూ మహాముత్తారం మండలంలో నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం తీరుపై ఎన్నోమార్లు ధర్నా చేసినట్లు చెప్పారు. సానుకూలంగా కూడా డిమాండ్లను తెలిపినట్లు పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. అంగన్వాడీ టీచర్స్ జిల్లాల వారీగా రాష్ట్రంలో చర్చలు జరిపి 11నుండి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ అంగన్వాడీ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు చెల్లించాలని కోరారు. ఫించన్ సౌకర్యం కల్పించాలని నిరసించారు. ఈనిరసన కార్యక్రమంలో వారితో పాటు పి.నిర్మల, భీమక్క, సిహెచ్ అజంతా, మల్లీశ్వరి, మహాలక్ష్మీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గేదె మృతి

మహాముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని స్థంభంపల్లి(పీపీ) గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పంతకాని సమ్మయ్య గేదె ప్రమాదవశాత్తు మంగళవారం మృతి చెందినట్లు రైతు తెలిపాడు. ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు కోరుతున్నాడు. గేదె విలువ సుమారు రూ.25వేలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సహం అందించి ఆదుకోవాలని సర్పంచ్ జాడీ రాజయ్య అధికారులను కోరారు.



## సాకారమైన పేదల సొంతింటి కల

2వ వార్డు కౌన్సిలర్ ఒంటేరు సారయ్య



పరకాల,ప్రభాతవార్త:

సొంత ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలందరికి సొంత ఇల్లు అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని పరకాల మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ ఒటేరు సారయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ రెండవ కౌన్సిల్ పరిధిలో గృహలక్ష్మి ఇళ్ళు నిర్మాణానికి అబ్దిదారులతో కలిసి భూమి పూజ చేశారు. గృహలక్ష్మి పథకం ద్వారా అత్యధిక లబ్ధిదారులకు లబ్ది చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేశారు. సొంత స్థలం ఉండి గృహలక్ష్మి పథకానికి అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గృహలక్ష్మి అమలులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని పూర్తి పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని వెల్లడించారు.

## భక్తిశ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలు



పరకాల,ప్రభాతవార్త:

పరకాల పట్టణంలోని హజ్రత్ సయ్యద్ బిస్మిల్లా షా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఉర్సు కమిటి ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో ప్రముఖ గాయకులతో ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. సోమవారం రాత్రి 11 గంటల సమయం నుండి ఉదయం 5 గంటల వరకు కార్యక్రమం కొనసాగింది. ఉర్సు ఉత్సవాలకు మండలంలోని ప్రజలతో పాటు పరిసర ప్రాంత గ్రామాల బక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉర్సు ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ,వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్రెడ్డి, ఏసిపి కిషోర్కుమార్, ముస్లీం మత పెద్దల సమక్షంలో ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ముస్లీం సోదరులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదో రోజుకు చేరిన కేయూ రిలే నిరాహార దీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని కేయూయూని వర్శిటీ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ దశరథం డిమాండ్‌చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల లో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి కాకతీయ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ డిమాండ్ చేశారు. మంగళవారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ గత 131రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపు నిచ్చారు. యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు తూర్పాటి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్ భాగ్య, డాక్టర్ సుజాత కూర్చోగా కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ మధుకర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ నాగయ్య, డాక్టర్ గడ్డం కృష్ణ, రాజన్‌బాబు, డా.వీణ, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డా.మధు, తూర్పాటి వెంకట్, మంజుల, సత్యజుల, వాణిశ్రీ, డా.కల్పన, డా.విజయ్ కుమార్, రాజేష్‌రెడ్డి, దయాకర్, డాక్టర్ శ్రీదేవి, సరిత, కల్ప. భాస్కర్, చంద్రశేఖర్, విద్యాసాగర్, దయాకర్, విజయ్‌కుమార్, రమేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యమైన బోధనా మార్పులపై అవగాహనతో మంచి ఫలితాలు



ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : నాణ్యమైన బోధనా మార్పులపై అవగాహనతో మంచి ఫలితాలు అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ మహిళా పీజీ కళాశాల పార్ట్‌టైం అధ్యాపకులు పీజీలో నూతనంగా ప్రవేశాలు పొందు విద్యార్థులకు అవగాహనను వివిధ కళాశాలలో కల్పించి ఒక నివేదికను సమర్పించిన నేపథ్యంలో వారితో మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విద్యార్థులు అవసరాలకు అనుగుణంగా మారుతున్నా పరిస్థితులకు అనుగుణంగా బోధనా శోధన ఉండాలని, యూనివర్శిటీ తరువాత తరం ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈసందర్భంగా సుబేదారి, మహిళా పీజీ కళాశాల బోధనా సిబ్బంది డాక్టర్ ఎడెల్లి రవీందర్, డాక్టర్ కె.సంధ్యారాణి, డాక్టర్ గుగులోతు కవిత, డాక్టర్ వావిళ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు



రాయపర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి పెను ప్రమాదం వాటిల్లుతుందని ఉన్నత ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కర్ రావు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆదేశానుసారం శ్రీ బాలాజీ గోశాల సేవా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకంపైన అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేధించినప్పటికీ కొంతమంది వ్యాపారస్తులు ఇప్పటికీ అక్రమంగా వాడుతున్నారని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి పెను విపత్తు జరుగుతుందని అన్నారు. ఉప్పటువంటి మానవుల ఆరోగ్యానికి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులు తీసుకొచ్చే సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వాడకుండా ఉండాలన్నారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా టిఫిన్ బాక్సులు, పాలిథిన్ సంచులు వాడాలని తెలిపారు.తిను బండారాలు ఆహార పదార్థాలు వేడి వేడి ఆహార పదార్థాలు ప్లాస్టిక్ కప్పుల్లో ప్లాస్టిక్ గ్లాసుల్లో ప్లేట్లలో వాడటం వల్ల బిస్ఫినాల్ ఏ అనే రసాయన పదార్థం వల్ల మానవులకు క్యాన్సర్ వ్యాధి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివపురం వీరభద్ర శర్మ, మారం రోజా రాణి, కడగాయు రోహిణి, కోలా దేవేందర్, కైలాసం ఉమా, శోభ, గోశాల ప్రతినిధులు రాజేష్, లావుడియా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే

# ముఖ్య నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు

అబ్బపూరి వెంకటేశ్వర్లు



పర్వతగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ముఖ్య నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అబ్బపూరి వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్బపురి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేపు వరంగల్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు మరియు హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా వస్తున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఏఐసీసీ అబ్జర్వర్ రవీందర్ ఉత్తమ్ రావు దళ్వి, బంద్రు శోభరాణి విచ్చేస్తున్న సందర్భంగా పీసీసీ కార్యవర్గం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు డివిజన్,ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అన్ని కమిటీ అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దబ్బేటా నర్సయ్య, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రబోయిన సాంబరాజు యాదవ్, రోళ్లకల్ గ్రామ అధ్యక్షులు లునవత్ మంగ్య, దౌలత్ నగర్ గ్రామ ప్రధాన కార్యదర్శి కత్తుల శ్రీశైలం, దౌలత్ నగర్ గ్రామ మాజీ అధ్యక్షులు వద్దే స్వామి, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాజేష్, నారాయణపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జి కందికట్ల అశోక్ మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి



రాయపర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త రాయపర్తి మండలంలోని పెరికేడ్ గ్రామంలో ఎస్సి కాలనీకి చెందిన సుమారు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం పాలకుర్తిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు, ఎంపిటిసి బండి అనూష రాజబాబు, మండల నాయకులు చెవ్వు కాశినాథం, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రం అందించిన కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం



ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 12 ప్రభాతవార్త : రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులరేషన్ కానిపక్షంలో అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ పెట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇందుకుగాను ఎమ్మెల్యే సీతక్క సానుకూలంగా స్పందించింది. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్, మధుకర్, సతీష్, చిర్ర రాజు, డాక్టర్ జెత్య, డాక్టర్ అనిల్‌కుమార్, ఆర్‌డి.ప్రసాద్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోకుదెబ్బ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకట్ నారాయణ గౌడ్



నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కల్లేపు వెంకట్ నారాయణ గౌడ్ ఎన్నికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ ప్రకటించారు.మంగళవారం నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ డివిజన్ సమావేశం డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క గౌడ కులస్తులు ఐక్యతతో హక్కులు సాధించుకోవచ్చుని తెలిపారు.గతంలో గౌడ ఐక్యత కోసం పోరాటం చేసిన వెంకట్ నారాయణ గౌడ్ సేవలను గుర్తించి ఉన్నత పదవిని అందించామని తెలిపారు.సంఘ అభివృద్ధి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన వెంకట్ నారాయణ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గండి యాదగిరి గౌడ్, గోపగాని శోభన్ గౌడ్ పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 11 నుండి 17 వరకు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర పిలుపులో భాగంగా మంగళవారం నర్సంపేటలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి సిపిఐ నాయకులు ఘనమైటువంటి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వం పాలనకు వ్యతిరేకంగా అయ్యా దొర నీ బాంచని కాల్మొక్త వెట్టిచాకిరి చేసే ప్రజలను చైతన్య పరిచి ఆయుధ పోరాటం నడిపినటువంటి చరిత్ర సిపిఐ పార్టీది నాలుగు వేల 500 మంది ప్రాణ త్యాగాలు చేసి లక్షల ఎకరాల భూములు భూస్వాముల కబంధ హస్తాల నుండి పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుందని సాయుధ పోరాట కాలంలో లేని బిజెపి పార్టీ సిగ్గు శరం లేకుండా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఆగిన సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించాలని బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని ఏ చరిత్ర లేని బిజెపి పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 అధికారికంగా జరపాలని




ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, పాలక కవిత యాకుబ్, ఇల్లందుల సాంబయ్య, గడ్డం నాగరాజు, వడ్లకొండ స్వామి, చేట్టే మమత, సింగారపు శైలజ, హంస మంజుల, గద్దె రవి, పిట్టల సతీష్, సురేష్, కమ్మల అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తాం

**-బానోతు లక్ష్మణ్‌నాయక్**

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే తప్పక నెరవేరుస్తుందని నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు.నర్సంపేట మండలానికి చెందిన రామవరం,రాములు నాయక్ తండాలో ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి ఆదేశానుసారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం చేపట్టిన అనంతరం బానోతు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి బస్సు ప్రయాణం చేసిన ఉచిత బస్ సౌకర్యం



అందించడమే కాకుండా మహిళా సంఘాలకు 10 లక్షల నుండి 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించబోతున్నామన్నారు.గతంలో 2004 కంటే ముందు మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి పావలా వడ్డీకి రుణాలను అందిచామని అంతే కాకుండా మహిళలకు వడ్డీలేని రుణాలు కూడా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఇప్పుడు మేనిఫెస్టోలో మహిళలకు ఇస్తున్న ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేర్చి చూపిస్తామన్నారు. నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని మహిళ సోదరీమనులను కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జినుకల కిరణ్, మండల కార్యదర్శి జినుకల సంపత్, మోతె కరుణాకర్ రెడ్డి, బైరి మాదవరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కముడి అశోక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర శోభన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దూడెలా సతీష్, మత్రు నాయక్, నాగరాజు, రాంబాబు, సురేష్, శ్రీనివాస్, ఉదయ్, సాయితేజ, సాయివర్ధన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహిళా గ్రామ కమిటీ ఎన్నిక



దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

కాంగ్రెస్ మహిళా గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా కుక్కముడి కవితను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని మద్రిపల్లి గ్రామంలో సమావేశం జరిగింది.ఉపాధ్యక్షులు పొన్నాల రజిత, మసాని యెలిష, ప్రధాన కార్యదర్శి పొన్నాల సమత, సెక్రటరీ కుక్కముడి నీలా, సినబోయిన మంజుల, గాజు అహల్య, సహాయ కార్యదర్శి అల్లపురం వసంత, కోశాధికారి ఎరుకల పద్మ, కార్యవర్గ సభ్యులు రాదారపు సుధ, పులి విజయ, గొర్రె లక్ష్మి, గాజు రజిత, కుక్కముడి కొమురమ్మను ఎన్నుకున్నారు.ఈ కమిటీ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెండి సక్కుబాయి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి



దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ కిరణ్ రాజు అన్నారు.మండలంలోని చాపలబండ గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ముందుగా ప్రజలకు అన్ని రకాలైన వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషి తమైన నీరు త్రాగి అనార్యోగాల బారిన పడవద్దన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భారత్ కుమార్, హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం రోజా, విజయ, హెల్త్ అసిస్టెంట్ చాణక్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారి చేస్తున్న వార్డ్‌మెంబర్ భర్త

ఖానాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



దోమల బెడదతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు,అనారోగ్యాలకు గురి అవుతున్నారని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంతో 5వ వార్డ్ మెంబర్ అయిన వడ్డే అశ్విని భర్త వడ్డీ రాజశేఖర్ స్వయంగా దోమల మందు పిచికారి చేయడంతో మండల ప్రజలందరూ ముక్కున వేలేసుకున్నారు.ఇక వార్డు మెంబర్ మాటలే పంచాయతీ కార్యదర్శి వినకపోతే ఇక సామాన్య ప్రజల సంగతేంటి అని చర్చించుకుంటున్నారు.ఇదే విషయమై వార్డ్ మెంబర్‌ను అడుగగా దోమల బెడద గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగిన విషయం నిజమేనని అన్నారు.దోమల మందు కొట్టే పంపు పనిచేయడం లేదని మందు ఇస్తాకొట్టుకో అని కార్యదర్శి అనడంతో చేసేది ఏమీ లేక దోమలతో తట్టుకోలేక స్వయంగా మా భర్తతోనే మా వార్డులోని మురికి కాలువలలో మందును కొట్టడం జరిగింది.ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వివరణ కోరటానికై పలుమార్లు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

## సైన్స్ సెమినార్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



నేషనల్ సైన్స్ సెమినార్కు ప్రభుత్వ పాఠశాల బాలికలు ఎంపిక య్యారు.వరంగల్ జిల్లా నేషనల్ సైన్స్ సెమినార్ మామునూరు క్యాంపు కార్యాలయంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం నాడు జరిగిన చిరుధాన్యాలు ఆరోగ్య కరమా! ఆరోగ్య వ్యామోహమా! అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామములోని మోడల్ స్కూల్ విద్యార్థిని మన్నెం స్రవంతి 9వ తరగతి ఉప్పరపల్లి జడ్పిహెచ్ఎస్ కాసాని కీర్తి ప్రసన్న 10వ తరగతి విద్యార్థిని పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జెడ్పిహెచ్ఎస్ జీవశాస్త్రం ఉపాధ్యాయులు సుందర్ జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## ఆరోగ్య తెలంగాణ లక్ష్యం

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



ఖానాపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఆరోగ్య తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని పీహెచ్సీలో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల ముందుకు వచ్చి వైద్యం అందిస్తుందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్ వైద్యం అందిస్తుందని నర్సంపేటలో సైతం కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.వచ్చే సంవత్సరం నుండి మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.తెలంగాణలో అందిస్తున్న వైద్యం పై డబ్ల్యూ హెచ్వో కితాబు ఇచ్చింది అన్నారు.ప్రతి మంగళవారం మహిళలు ఆరోగ్య మహిళలకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఎం మండే హెచ్ఓ వెంకటరమణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్వోలో ప్రకాష్ గోపాల్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ ప్రకాస్ రావు, మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైద్యులు భూపేష్ జ్యోతి పాల్గొన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణానికి విద్యార్థులు పాటు పడాలి

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని, విద్యార్థుల త్యాగాలతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బేతి భరత్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో(కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం) ఎన్ఎస్‌యుఐలో చేరారు.ఈ సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తంకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మబలిగాలానికి చలించిన యుపిఏ చైర్పర్సన్ సోనియాగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని మిగులు బడ్జెట్తో ఏర్పడ్డ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేశాడని విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చేసే దిశగా పనిచేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని అన్నారు.విద్యార్థులు నూతన ఓటరు నమోదుకు కృషిచేసి ప్రజాస్వామ్య బద్ధమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునే విదంగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు మంద శివ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల బైండోవర్

చెన్నారావుపేట,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పోలీసులు ముందస్తుగా అదుపులో తీసుకున్నారు.శాసనసభ ఎన్నికలు సమీపించిన సేపథ్యంలో ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీసులు వారిని స్టేషన్ తరలింపు బైండోవర్ బైండవ చేశారు.బైండోవర్ అయిన వారిలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, లక్క విజేందర్ ఉన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు.

# వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**రికార్డులు, స్టేషన్ మెయింటెనెన్స్‌పై ప్రశంసలు**

**ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బందికి అభినందనలు**

**వెంకటాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌ను ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డు మెయింటెనెన్స్, స్టేషన్ మెయింటనెన్స్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీం, ఎస్‌హెచ్ఓ ఆఫీస్, లాకప్ మెన్, రెస్ట్ రూం, తదితర విభాగాలను పరిశీలించారు. రోజు వారీగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్ బుక్కు, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్ రిజిష్టర్, బీట్‌లను, సస్పెక్ట్ రిజిష్టర్, సూపర్ రియల్ విజిటింగ్ రిజిష్టర్, ఫైనల్ రిపోర్ట్స్ మరియు ఇంకా తదితర రికార్డ్‌లను తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్‌లో నమోదైన గ్రేవ్ నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్‌ను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది యోగక్షేమాలు, ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని వారికి సలహాలు ఇచ్చినారు. ఫిర్యాదు దారులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినచో



వారికి గౌరవం ఇస్తూ వారు ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ మేకల రంజిత్ కుమార , వెంకటాపూర్ ఎస్సై తాజోద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రామయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి**

**వెంకటాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** అల్లం రామయ్య కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణా రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేటలో మాజీ ఉపసర్పంచ్ అల్లం కుమారస్వామి తండ్రి అల్లం రామయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న



రమణారెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి వచ్చి పార్థివ దేహానికి పులమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామయ్య కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడొద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త బుర్ర సమ్మయ్య గౌడ్, సర్పంచ్ గట్టు కుమారస్వామి, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, జిల్లా జాగృతి అధికార ప్రతినిధి అంతటి రాము, అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, సీనియర్ నాయకులు అల్లిమియా, నూనేటి సమ్మయ్య, ఎల్లబోయిన కొమురయ్య, చెవుల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఎస్సీఎస్ఎంఎచ్ హాస్టల్ మంజూరు చేయాలని

**జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో**




**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు ఎస్ఎంఎచ్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారత విద్యార్థి సమాఖ్య ఎస్ఎఫ్ఐ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రానికి ఎస్సీ ఎస్ఎంహెచ్ గర్ల్స్ అండ్ బాయ్స్ హాస్టల్ మంజూరు చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని కోరుతూ ములుగులో జాతీయ రహదారిపై మంగళవారం ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ఎల్ రవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్‌లు మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ లేక మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవితేజ, స్వామి, బాలేశ్వర్, బైరేష్, శివ, చంటి తదితరులు, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే సీతక్క

**-మరమ్మత్తులు చేయిస్తానని హామీ**

**పస్ర ప్రభాతవార్త:**



మండలంలోని పస్ర గ్రామంలోని అంతర్గత రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిని బురదమయం అవగ రోడ్లను ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పరిశీలించి, వెంటనే మరమ్మత్తు చేయిస్తా అని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర ప్రహ్లద్ బీజేపీలో చేరిక

**పస్ర ప్రభాతవార్త:**

పసర గ్రామ నాయకులు అజ్మీర ప్రహ్లద్ బీజేపీలో చేరికకు బయలు దేరిన నాయకులు ర్యాలీలో బీజేపీ నాయకులు సాంపోత్ రాజన్న, దరవతన పున్నం, కొర్ర రవి, భూక్యా వెంకన్న, మూడ్ విజయ్, మూడ్ సంతోష్, మూడ్ మహేష్, దరవత్ ప్రభాస్, లవడియ రవి, నేతవత్ దుధ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబియస్ విద్యార్థికి రూ.30వేలు ఆర్థిక సహాయం

**ప్రభాతవార్త కన్నాయిగూడెం:**



వాజేడు మండలం ఏడజర్లపల్లి గ్రామములోని గోగు మమతకి ముప్పనపల్లి సహాయనిధి బృందం రూ.30 వేలు ఆర్థిక సహాయం చేసారు. మమతకు సిరిసిల్ల పట్టణంలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబియస్ సీట్ సాధించింది. అడ్మిషన్ కోసం కొంత డబ్బు అవసరం కావడముతో చదువు మీద పట్టుదల ఆశక్తితో దాతలను అనుసరించింది. ఇది తెలుసుకున్న ముప్పనపల్లి సహాయకనిది బృందం కొంతమంది దాతల సహాకారముతో రూ.30 వేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో అబ్బు సతీష్, చీదర సుమన్, దాసరి నర్సింహారావు, బుద్దె సత్యనారాయణ, బుద్దె ప్రశాంత్, చిట్యం శ్రీను, బుద్దె చిట్టిబాబు, కంచె రమేష్, నామని రాజేష్, సమ్మెట రాజేష్, వెంకట్, మునయ్య రాజు పవన్ రమేష్, గంగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో పట్టుకోసం కరదీపిక విడుదల

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



మంగళవారం రోజున చల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్రంపై విద్యార్థులకు సులభంగా పట్టు సాధించడానికి రూపొందించిన, కరదీపికను ప్రధానోపాధ్యాయులు కుంజరాజేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ రూపొందించిన కరదీపిక వలన విద్యార్థులకు, గణితశాస్త్రంలో సులభతరంగా పట్టు ఎలా సాధించాలో కరదీపిక ద్వారా సూచనలు రూపొందించారు. పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థులకు పూర్తి స్థాయిలో తరగతుల వారీగా సిలబస్‌లో ఉన్న గణిత భావనలను ఒక చోట చేర్చి గణితంలో పూర్తి స్థాయి పట్టు సాధన కోసం కృషి చేశారని ఆయా తరగతుల వెనకబడిన విద్యార్థులు మరచిపోయిన సూత్రాలను, కీలక భావనలను ఈ కరదీపిక ద్వారా పునర్చలనాన్ని ఇస్తుందని, ఈ నైపుణ్యాన్ని తరిగి పొందడంలో ఉపయుక్తంగా ఉంటుందని, ఈ కరదీపికను విద్యార్థులకు సులభరీతిలో అర్థం చేసుకునే రీతిలో కూర్పు చేసిన మురళీధర్‌ను ప్రశంసించారు. ఈ కరదీపికను పాఠశాల విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మొలుగూరి రమేష్, చల్లగురుగుల మల్లయ్య, బూత్కూరి శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీరాముల శ్రీనివాసరావు, ముడుంబై వెంకట రమణమూర్తి, పూసం శ్రీదేవి, రాయబారపు దీప్తి కనుకుంట్ల కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా పారిశుద్ధ్య పనులు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

మండలంలోని బుట్టాయిగూడెం గ్రామపంచాయితీలో శానిటేషన్ పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. అలాగే నిల్వ ఉన్న నీరును గుర్తించి కాల్వలుగా తీశారు. అదే విధంగా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు పాగింగ్ కూడా చేశారు. అలాగే పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో రోడ్లపై పశువులను కట్టేయరాదని అన్నారు. అదే విధంగా కట్టెలు ఎడ్లబండ్లు ట్రాక్టర్లను కూడా రోడ్లపై పెట్టరాదని ప్రజలకు తెలిపారు. అదేవిధంగా రోడ్లపై పశువులు ఎడ్ల పనులు ట్రాక్టర్లను పెడితే గ్రామపంచాయితీ చర్యలు చేపడుతుందని అన్నారు.



## రెగ్యులర్ చేసే వరకు దీక్షను వీడొద్దు

**సమగ్ర శిక్షా రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుల సహదేవ్**

**ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్**

**పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముకుందరెడ్డి చేయూత**



**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** సమగ్ర శిక్షా ఉద్యోగులు 9 రోజులుగాఆ చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు రేగుల సహదేవ్, రాష్ట్ర కార్యదర్శి జానకి రామ్, వరంగల్ జిల్లా సీఆర్పీ యూనియన్ అధ్యక్షులు శ్రీధర్‌లు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో చేస్తున్న నిరసన కార్యక్రమాలు వినూత్నంగా ఉనాన్నయని, ప్రభుత్వం రెగ్యులర్ చేసేంత వరకు దీక్షను వీడవద్దని సూచించారు. కేజీబివి ఉద్యోగులతో సహ వంద శాతం ఉద్యోగులు రిలే నిరాహార దీక్షకు హాజరుకావాలని తెలిపారు. ఎస్టీయు జిల్లా కార్యదర్శి శిరుప సతీష్ కుమార్ మద్దతు తెలిపి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమం ఆపవద్దని పేర్కొన్నారు. పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ సభ్యులు ముకుందరెడ్డి మద్దతు తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. డిటిఎఫ్ జి. ఆదిరెడ్డి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని అన్నారు. వెంకటాపురం మండల సోషల్ టీచర్స్ ఫోరమ్ కన్వీనర్ జి.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ అడగనిదే అమ్మ కూడా అన్నం పెట్టదని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు చిరంజీవి, భిక్షపతి, రమేష్, రాజేశ్వరి, అనిత, తిరుమల, స్వాతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

## ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని




**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తెలిపారు. ములుగు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించడం జరిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ విద్యార్థులు హేతుబద్ధీకరణ శాస్త్రీయ ఆలోచనల ద్వారా నిజజీవితంలో విద్యార్థులు రాణించాలని ఆయన కోరారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించడానికి క్రియాశీల పాత్ర పోషించాలని తెలిపారు. చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి సైన్స్ కార్యక్రమాలు అన్నింటిని విజయవంతం చేయాలని, రానున్న రోజుల్లో సైన్స్ డ్రామా ఫెస్టివల్, సైన్స్ ఫెయిర్, ఇన్స్ పైర్ లలో అత్యధిక సంఖ్యలో పాల్గొని సైన్స్ కార్యక్రమాల పట్ల ఆసక్తిని, అభిరుచిని భావజాలాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలని కోరారు. అనంతరం నిర్వహించినటువంటి సైన్స్ సెమినార్ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వెంకటాపూర్ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ మరియు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇందిరానగర్ ఉపాధ్యాయురాలు రజితలు వ్యవహరించారు. విజేత వి. అక్షర జడ్పీహెచ్ఎస్ మంగపేట లో ఈ నెల 19న జరిగే రాష్ట్ర స్థాయిలో జరిగే సెమినార్‌లో పాల్గొనబోతుందని డిఎస్ఓ జయదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి ఏ.విజయమ్మ, క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజన మరియు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజయభేరి సభను జయప్రదం చేయాలి

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



**స్టేషన్‌ఘన్‌పూర్, సప్టెంబరు 12 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 17న జరిగే కాంగ్రెస్ పార్టీ విజయబేరి సభకొరకు నియోజకవర్గస్థాయి సన్నాహక కార్యక్రమం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ పర్యవేక్షకులు వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రవీంద్ర ఉత్తమ్‌రావు దాల్వి హాజరయ్యారు. జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మురి ప్రతాప్‌రెడ్డి, ఎల్‌డీఎంఆర్‌సి ఇన్‌చార్జి పులి అనిల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ ఈనెల 17న జరిగబోయే కాంగ్రెస్ విజయభేరి సబను విజయవంతం చేయాలని, ఆరోజున ఇచ్చే ఐదు గ్యారెంటీలను ప్రతీ ఇంటికి చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న రోజుల్లోకాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ముఖ్య నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు , అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల ముఖ్యనాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే నియోజకవర్గ అభివృద్ధి : ఎమ్మెల్యే పెద్ది

**నల్లబెల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసీఆర్ భారతీయ రాష్ట్ర సమితి ప్రభుత్వంతోనే నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని బజ్జు తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మంగళవారం స్థానిక సర్పంచ్ జాటోతు పద్మ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఉన్నడూ నర్సంపేట నియోజకవర్గంలో లేని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో అన్ని విధాల అభివృద్ధి చెందిందని ఆయన గుర్తు చేశారు.ఇది గమనించిన వివిధ పార్టీల కార్యకర్తలు నాయకులు రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరాలన్న బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమని గమనించి పార్టీలో



చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు.అనంతరం పార్టీలో చేరిన తేజావత్ మోహన్, శంకర్, గుగులోతు మోహన్, భీమ్ సింగ్‌తో పాటు 10 కుటుంబాలకు ఆయన శాలువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ లక్ష్మి సామ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు, కార్యదర్శి, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళశాలను సందర్శించిన డిఎంఈ డాక్టర్ రమేష్ రెడ్డి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

భూపాలపల్లి మెడికల్ కళశాలను డిఎంఈ డాక్టర్ రమేష్ రెడ్డి సందర్శించారు. ఈనుల 15న ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిఎమ్ఇ రమేష్ రెడ్డి మంగళవారం మెడికల్ కళశాలను సందర్శించి అడ్మిషన్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 15న తెలంగాణ రాష్ట్రంలోని 9మెడికల్ కళశాలలను ప్రారంభిస్తున్న సందర్భంగా జూమ్ మీటింగ్ ట్రయాల్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చేతుల మీదుగా 15న ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని అన్నారు. అనంతరం ఆయన జిల్లా జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోగులకు అందుతున్న సేవల పట్ల ఆసుపత్రికి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మెడికల్ కళశాల ప్రిన్సిపాల్ రాజు దేవుడే, జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, డాక్టర్ నాగార్జున రెడ్డి, డాక్టర్ వెంకట రత్నంలు ఉన్నారు.

# గిరిజనులను అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పెద్దవంగర, సెప్టెంబర్12, ప్రభాతవార్త** రాష్ట్రంలో గిరిజనులను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్‌దే అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్.బి తండా, బిసి తండా, కంద్యతండా, రెడ్డికుంటతండా, రామోజీతండా, రాజామాన్‌సింగ్ తండా గ్రామపంచాయతీల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో తండాలను గుర్తించి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో తండాలకు సిసిరోడ్లు, బిటిరోడ్లు, నీళ్లట్యాంక్‌లు తదితర అనేక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి తండాలను అభివృద్ధిపరిచారన్నారు. ఇంకా అభివృద్ధి జరుగాల్సి ఉందని పనులు వేగవంగా కొనసాగుతున్నాయని అన్నారు. గత పాలకులు ఎవరు చేయని పనులను సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్లలోనే చేసి చూపించారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరు సిఎం కేసీఆర్‌కు అండగా నిలువాలన్నారు. అనంతరం ఉపాధిహామి కూలీలకు లంచ్‌బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో నర్మద, తహశీల్దారు మహేందర్, ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిపి ఈదూరి రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరాం జ్యోతిర్మయి, రామచంద్రశర్మ, ఈదురు ఐలయ్య, సోమనర్సింహారెడ్డి, నెహ్రునాయక్, రవీందర్‌నాయక్, కల్పనరాజు, అనురాధశ్రీను, సర్పంచ్‌లు పూల్‌సింగ్, పటేల్‌నాయక్, చింతల భాస్కర్, సమ్మయ్య, వెంకన్న, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇజియస్‌లో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం..

## డిఆర్‌డిఓ పీడి పురుషోత్తం రావు... గణపురంలో ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

**గణపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకం పనుల్లో పారదర్శకంగా ఉండాలని డిర్డీఓ పీడి పురుషోత్తం రావు అన్నారు. గణపురం మండలంలోని 17గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై మంగళవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2021 సెప్టెంబర్ 1నుండి 2023మార్చి 31వరకు రూ.9,16,44469కోట్ల నిధులతో చేపట్టిన 466రకాల ఉపాధి పనుల వివరాలు, కూలీల వేతనాల చెల్లింపులను, సామాగ్రి ఖర్చుల వివరాలను, హరితహారంలో నాటిన మొక్కలు ప్రస్తుతం బతికి ఉన్న వాటి వివరాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు అధికారులకు, ప్రజలకు వెల్లడించారు. వారం రోజుల పాటు జరిపిన సామాజిక తనిఖీ బృందాలతో పాటు డిఆర్పీలు, ఎస్ఆర్పీలు, వీఎస్‌లు గ్రామాల్లో పనులు తనిఖీ చేశారు. పనుల్లో అవకతవకల వివరాలు సేకరించి వెల్లడించారు. ఈసందర్భంగా డిర్డీఓ పురుషోత్తం రావు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలు పనుల్లో తేడాలు కనిపించడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సవరించుకోవాలని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం చేసిన వారికి జరిమానా విధించారు. పలు గ్రామాల్లో పనులలో కొంత తేడా రావడంతో గ్రామ పంచాయతీల నుంచి రికవరీ చేస్తామని తెలిపారు. బినామీలు, పొంతనలేని మస్టర్లు, పేమెంట్లు చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవకతవకలు లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. సామాజిక తనిఖీ పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో క్యూఎల్ ధరంసింగ్, జిల్లా విజిలెన్స్ అధికారి రుబీనా, ఎస్టీఎం వేణు, సిఆర్పీ సురేందర్ బాబు, ఎంపిడిఓ అరుంధతి, ఎపిఓ రాజు, టిఏలు శ్రవణ్, నవ్య, రాజశ్రీ, ఆయా గ్రామ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో బిఆరెస్ రాజకీయాలు

## విద్యార్థులపై విరుచుకు పడుతున్న పోలీసు లాఠీలు

## అక్రమ అరెస్టులతో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. మంగళవారం కేయు విద్యార్థి జాక్ ఇచ్చిన బంధు పిలుపులో భాగంగా వరంగల్ తూర్పులో ఎబివిపి విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అరెస్ట్ చేసిన విద్యార్థులను పలకరించి ధైర్యం చెప్పి పోలీసులతో మాట్లాడి సోంత పూచీ కత్తుపై విడిపించారు. అనంతరం అయన మాట్లాడుతూ కెసిఆర్ అక్రమ అరెస్టులతో రాజకీయం చేస్తున్నాడని రాజ్యాధికారం శాశ్వతం కాదని ఎంతో మంది ముఖ్య మంత్రులు బైలుకు వెళ్లిన సంఘటనలు గుర్తుకు చేశారు. త్వరలో తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్ కుటుంబం కూడా అవినీతి కేసులో బైలుకు వెళ్లే రోజులు దగ్గర్లో ఉన్నాయని అన్నారు. అవినీతి చేసిన విసిని కాపాడుతూ విధ్యార్థులని భలి చేయడం సిగ్గు చేటని విద్యార్థులు గమనిస్తున్నారని విద్యార్థులు యువత ఆగ్రహానికి కూలిపోని ప్రభుత్వం ఇప్పటివరకు లేదని అన్నారు. పోలీసులు సంయవనం పాటించాలని అందరం విద్యార్థి దశనుండే వచ్చిన సంగతి గుర్తుకు ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# పరకాల మండలంలో పర్యటించిన బీజేపి నాయకులు



**నడికూడ, ప్రభాతవార్త:**
పరకాల నియోజక వర్గం పరకాల మండలంలోని పలు గ్రామాల్లో బీజేపి నాయకులు,పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, నాయకులు డా.పి కాళీప్రసాద్ పర్యటించారు.ఇందులో భాగంగా మండలంలోని మల్లక్‌పేట శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.తర్వాత మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నరేంద్రమోడీ 9 సంవత్సరాల సుపరిపాలనా సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో బీజేపి ప్రచారం సాగించారు.మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో పర్యటించి ఇంటింటి ప్రచారం చేశారు.బీజేపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.తెలంగాణలో కేసీఆర్‌ఎస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనపడుతుందని అన్నారు.ఈ సారి పరకాలలో బీజేపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**బీజేపిలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**

ఈ కార్యక్రమంలో భాగంగా వెల్లంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ ఉపాద్యక్షుడు సూర సంతోష్,సూర లక్ష్మయ్యలతో పాటు గ్రామంలో 50 మంది బీజేపి నాయకులు డా.పి కాళీప్రసాద్ ఆద్వర్యంలో బీజేపిలో చేరగా వారికి బీజేపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మౌనదీక్ష

## పాల్గొన్న టిడిపి రాష్ట్ర నాయకులు చిటువేరు రవిందర్



**వరంగల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం సికింద్రాబాద్ ప్యారడైజ్ సెంటర్లోని గాంధీ విగ్రహం దగ్గర చేపట్టిన మౌనదీక్ష కార్యక్రమంకు వరంగల్ తూర్పు నుండి టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ రాజకీయాలు ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజల గమనిస్తున్నారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ఆత్మ విమర్శ చేసుకోవాలని లేకుంటే రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. ఈ మౌన దీక్షలో తెలుగుదేశం పార్టీ బ్యూరోలు బక్కాని నరసింహులు, అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, తెలుగుదేశం పార్టీ తెలంగాణ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య యాదవ్, అదిలాబాద్ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు గుల్లేపల్లి ఆనంద్, సనత్ నగర్ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి సతీష్, తదితర రాష్ట్ర జాతీయ నాయకులు సంఘీభావం తెలిపారు.

# మట్టి వినాయకులే మహనీయం

## మట్టి వినాయకులనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

**వరంగల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
మట్టి వినాయకులే మహనీయమని పర్యావనానికి ఆమోద యోగ్యమని ఏవివి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మట్టి వినాయకులపై నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏవివి విద్యాసంస్థలు చదువుతోపాటు పర్యావరణపై కూడా సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని అందులో భాగంగా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మట్టి వినాయకులనే పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. దీనితో ప్రజల్లో మట్టి వినాయకులపై చైతన్యం కలిగించి పర్యావరణ హితంగా వినాయకుడు అంటేనే పర్యావరణం అంటేనే వినాయకుడు కావున ఈ వినాయక చవితిని పర్యావరణ హితమైన పండుగ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు చందా శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ భుజంగ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ అనిత, చండీశ్వర్, జి శ్రీనివాస్ సీనియర్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# చిరుధాన్యాలు ఆరోగ్యాన్నిచ్చు సిరులు

## ఐసిడియస్ ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి



**వరంగల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
చిరుధాన్యాలు ఆరోగ్యాన్ని ఇచ్చే సిరు సంపదలు అని ఐసిడియస్ వరంగల్ ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి అన్నారు. మంగళవారం 32వ డివాజన్లోని ఎస్ఆర్ఆర్ తోట బీరన్న కుంట అంగన్వాడీ కేంద్రంలో ఉషనామాసం కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి బత్తిని రమాదేవి మాట్లాడుతూ రోజు తీసుకునే ఆహరంలో బియ్యం కంటే చిరుధాన్యాలైనా కోర్రలు, రాగులు, సజ్జలు, సామలు మొదలగునవి తీసుకోవడం వల్ల షుగరు, బిపి లాంటి దీర్ఘవ్యాధికా రోగాలు రాకుండా ఉండడంతో పాటు అరోగ్యంగా ఉంచుతుందని అన్నారు. పిల్లలకు పుట్టిన వెంటనే మురుపాలు పట్టడం ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వటము ఆరోనెల నుండి అనుబంధాహారం ప్రారంభిస్తూ మూడు సంవత్సరాల వారికి కనీసం బిడ్డకు తల్లిపాలు ఇవ్వవలసిందిగా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసము, గర్భిణీ ఆహ్వానము (శ్రీమంతాలు), ర్యాలీ నిర్వహించి పోషణ మాసము ప్రతిజ్ఞ చేయించి అనంతరము గృహ సందర్శనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జయ సుజన, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, స్వరూప, సరిత, ఆయులు కమిటీ సభ్యులు, యువకులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# అంగన్వాడిల ధర్నాకు మద్దతుగా బిజెపి నాయకులు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
మండల అంగన్వాడి వర్కర్ల ధర్నాకు మంగళవారం బిజెపి మద్దతు తెలిపింది. సిఐటియు ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్ల ధర్నాకు మండల బిజెపి అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ మద్దతు తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రం నండి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే నిధులను కేటాయించకుండా దుర్వినియోగం చేస్తూ రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలకు భవనాలు లేక అంగన్వాడి కేంద్రాలకు వచ్చే నిధులను కేటాయించకుండా దుర్వినియోగం చేస్తూ రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలకు భవనాలు లేక అంగన్వాడి కేంద్రాలు ఇబ్బందులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్యాడి టీచర్ల ఆయాల వేతనాలను జీతాలను పెంచాలని అంగన్వాడీ కేంద్రంలో పనిచేసే ఉద్యోగస్తులకు ఇన్సూరెన్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రామోజీ శ్రీనివాస్, బొల్లంపల్లి శ్యామ్, ఉప్పుల కుమారస్వామి, బండారి కరుణాకర్, ములుగు సంపత్, పత్తిపల్లి సాయి, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే టికెట్ కోసం

# బోడ నవీన్ నాయక్ ధరఖాస్తు

**కొత్తగూడ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**
బిజెపి నుండి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కొరకు కొత్తగూడ మండలంలోని చింతగట్టు తండా కు చెందిన బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్ ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు అందజేసారు. అనంతరం ఆయన కొత్తగూడ విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి దశనుండి ఏబివీపిలో వివిధ బాధ్యతలు నిర్వహించి విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశానని తెలంగాణ ఉద్యమంలో అనేకసార్లు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించి అనేక పోలీసు కేసుల పాలై ఉద్యమంలో కీలక పాత్ర పోషించానని అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరుపున కొత్తగూడ మండలం నుండి బిజేపి జెడ్పీటీసి అభ్యర్థిగా పోటీచేశానని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజేపి నుండి ఒక గిరిజన లంబాడ సామాజిక వర్గానికి చెందిన తనకు బిజేపి పార్టీ రాష్ట్ర నాయకత్వం,జిల్లా నాయకత్వం సహకారంతో ములుగు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ప్రధానకార్యదర్శి యాదగిరి మురళీ,తోటకూరి మధు,గంగారం మండల అధ్యక్షులు జనగం వెంకన్న,గంగారం మాజీ ఆధ్యక్షులు పూజారి రవి,ములుగు జిల్లా కార్యదర్శి శ్రీమంతుల రవీంద్రాచారి,కార్యాలయ కార్యదర్శి సల్లూరి మహేందర్,కిసాన్ మోర్చా ములుగు జిల్లా అధ్యక్షులు జినికూల కృష్ణాకర్ రావు.మండల ప్రధాన కార్యదర్శి శివరాంనాయక్,గిరిజన మోర్చా కొత్తగూడ మండల అధ్యక్షులు గుగులోతు రూప్లానాయక్,బిజేపి ఉపాధ్యాక్షులు సిరబోయిన యాకయ్య,సీనియర్ నాయకులు పెనుక రామన్నా,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు దండు ప్రవీణ్, గిరిజన మోర్చా హైదరాబాబద్ మహానగర్ నాయకులు భూక్య మంజునాధ్‌నాయక్,బిజేపి మోర్చా మండల కార్యదర్శి గుగులోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# జేపీఎస్‌లకు నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్యే

*లింగాలఘణపురం, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*




లింగాల ఘణపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం హాల్‌లో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన లింగాల ఘణపురం మండలానికి సంబంధించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా నియామక పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత గాంధీజీ కన్న కలల స్వరాజ్యాన్ని సాధించడంకోసం గ్రామ స్వరాజ్యం ద్వారానే రామరాజ్యాన్ని సాధించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న ప్రతీ గ్రామపంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శి పాలనాధికారిగా ఉండాలని చెప్పి గ్రామంలో ఉన్న సమస్యలు, ప్రభుత్వ పరంగా సత్వరమే పరిష్కారం చేయడం కోసం ప్రతీ గ్రామపంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండాలని ఒకేసారి తొమ్మిదివేల పైచిలుకు మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఒప్పంద ప్రాతిపదికన నియమించుకోవడం జరిగింది. ఐతే సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి వారందరిని క్రమబద్ధీకరించాలనే ఉద్దేశంతో వారికి పేస్కేల్ ఇస్తూ మంగళవారం నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నమ్మకాన్ని వమ్ముచేయకుండా అంకితభావంతో పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని, నియామక పత్రాలు పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ అడ్మిషన్ల గడువు పొడిగింపు

*జనగామ టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిదానయలయంలో 2023-24విద్యా సంవత్సరానికి సంబంధించి యుజీ కోర్సులలో అడ్మిషన్ల కొరకు గడువు తేదీని ఈనెల 30వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.నర్సయ్య, అభ్యాసకుల అధ్యయన కేంద్రం సమన్వయకర్త అనగానిశ్రీనివాస్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. యూజీ కోర్సులలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు జనగామ జిల్లాకేంద్రంలో గల అభ్యాసకుల విద్యాకేంద్రమైన ఏబీవీ ప్రభుత్వ కళాశాలలో సంప్రదించాలన్నారు. లేదా ఆన్‌లైన్ ద్వారా ప్రవేశం పొందాలనుకునే వారు వెబ్‌సైట్ ద్వారా ప్రవేశం పొందవచ్చునని, యుజీ కోర్సులలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలలో ఏవేని మూడు సబ్జెక్టులను ఎంపిక చేసుకోవచ్చునని, ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఇంటర్, డిప్లమో, ఓపెన్ ఇంటర్, ఐటీఐ ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసి విద్యార్థులు మాత్రమే అర్హులు. ప్రవేశం పొందడానికి ఈనెల 5వరకు ఉన్నట్లు చివరి తేదీ ఈనెల 30వరకు పొడిగిస్తూ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధికారులు నిర్ణయించడమైనదని, ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మరిన్ని వివరాలను తెలుసుకోవడానికి ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అధ్యయన కేంద్రాన్ని నేరుగా గానీ, మొబైల్ ద్వారా గానీ (7382929687) సంప్రదించాలని పేర్కొన్నారు.

## రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*



రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ముందు రైతులతో కలిసి నిరసన తెలిఆరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో లక్షరూపాయలు మాఫీ చేస్తానని చెప్పి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20లక్షల మందికి రుణమాఫీ చేయకపోవడం శోచనీయం అన్నారు. రైతులపై కేసీఆర్‌కు ప్రేమ ఉంటే 2018సం. వరకు ఎందకు కటాఫ్ పెడతారని, ఈసంవత్సరం వరకు ఎందుకు మాఫీ చేయలేదని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో రైతులు ఓడిస్తారేమో అనే భయంతో అరకొర మాఫీ చేసి చేతులు దులుపుకోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రైతాంగంపట్ల చిత్తశుద్ధి ఉంటే రైతుల రుణాలు మాఫీచేసి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో తెలంగాణ ప్రజలు రైతులు కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు చంద్రమౌళి, దేవా,ఠాగూర్, శంకర్నాయక్, రవీందర్ పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డిని కలిసిన కామారెడ్డిగూడెం నాయకులు

*దేవరుప్పుల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*

పాలకురినత నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మండలపార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామపార్టీ అధ్యక్షులు ఓడపల్లి పుల్లయ్య, ఉపాధ్యక్షులు పులిపంపుల సురేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చింత నిఖిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొంగరి ఉమేష్, సీనియర్ నాయకులు నారెడ్డి, నర్సి రెడ్డి, మరాఠి, స్వామి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిలకర కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*



మండలంలోని గోవర్ధనగిరిలో బీఆర్ఎస్ యూత్ నాయకులు ముసిపట్ల అరుణ్ నానమ్మ వెంకటనర్సమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. సర్పంచ్ శంకరి అనిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయకుమార్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి ముసిపట్ల అశోక్, నాయకులు బండికుమార్, నాగమొగిలి, నూనెముంతల యాకస్వామి, దొనికెల రమాదేవి, తోటకూరి సదానందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జడ్పీహైస్కూల్‌కు సౌండ్‌బాక్స్‌ను అందించిన పూర్వవిద్యార్థులు

*రఘునాథపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*



మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో గల జడ్పీహైస్కూల్‌లో విద్యనభ్యసించి పదవ తరగతి 1987-88బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు హైస్కూల్‌కు రూ.7వేల విలువగల అహుజా సౌండ్‌బాక్స్‌ను మంగళవారం హెచ్‌ఎం నిమ్మ భగవాన్‌రెడ్డి సమక్షంలో బహుమతిగా అందించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ గతంలో ఇదే హైస్కూల్‌లో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం గత సంవత్సరం నిర్వహించగా పూర్వ విద్యార్థులను స్కూల్‌కు సౌండ్‌బాక్స్‌లు కావాలని కోరగా అందుకు అంగీకరించి మంగళవారం అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగరాజు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగాదేవి ఆలయ నిర్మాణానికి మంత్రి విరాళం

*దేవరుప్పుల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును తనక్యాంపు కార్యాలయంలో పెద్దమడూరు గ్రామానికిచెందిన యాదవ కులస్తులు వారి ఆరాధ్యదైవమైన గంగాదేవి గుడి నిర్మాణం కోసం సహాయం చేయాలని కోరగా స్పందించిన మంత్రి వెంటనే రూ.5లక్షలు విరాళం అందచేశారు. ఇంతకు ముందు రూ.3లక్షలు అందించగా, మొత్తం రూ.8లక్షలు ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారన్నారు. కార్యక్రమంలో యాదవ కులస్తులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ఎంపీటీసీ పానుగంటి గిరి, రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బండారి రాములు, మండల పార్టీ ఉపాద్యక్షులు నల్ల ఉమేష్, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేశ్, మండల నాయకులు సంజీవరెడ్డి, యువజన నాయకులు పానుగంటి కృష్ణ, రాములు, యాదవసంఘంకులస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం సామాజిక భవనానికి నిధులు మంజూరు

*పాలకుర్తి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :*



నియోజకవర్గ కేంద్రంలో నిర్మించతలపెట్టిన యాదవ సామాజిక భవన నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. పాలకుర్తిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారు యాదవ సంఘానికి గొర్రెల యూనిట్ల రెండోవిడత పంపిణీ, కమ్యునిటీ హాల్, గంగదేవి గుడి నిర్మాణాలకు స్థలాలు కావాలని అడిగారు. ఈసందర్భంగా మంత్రి స్పందిస్తూ వెంటనే వారికి పదిలక్షలు మంజూరు చేయడమే కాక త్వరలోనే గొర్రెల యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే కమ్యునిటి హాల్, గంగదేవి గుడి నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని పరిశీలించి కేటాయించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి యాదవసంఘం నాయకులు, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంఘం భవన నిర్మాణానికి సహకరిస్తా

**- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) : స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కోరుతూ మత్స్య పరిశ్రమ సహకార సంఘం అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మునిగెల రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కడియం శ్రీహరి మత్స్యపరిశ్రమ సహకార సంఘం నూతన భవనం నిర్మాణానికి నిధులు త్వరలోనే 25లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించి ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం శ్రీహరిని ప్రకటించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, మత్స్య పరిశ్రమ శాఖ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, కులపెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో అర్చన, అభిషేకాలు



చిల్పూర్, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) : చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో పాటిమీద కొలువైన శ్రీ ఆంజనేయస్వామికి శ్రావణమాసం చివరి మంగళవారం రోజు పూజారి బంగిమటం స్వర్తిక్ ఆధ్వర్యంలో స్వామివారికి మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు అందరూ స్వామివారికి అంజనము, అలంకరణ చేయడం జరిగిందన్నారు. రాందాస్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అధిక మెజార్టీతో గెలువాలని, మళ్లీ స్వామివారికి స్వామివారిని కోరడమైనదని అన్నారు. కార్యక్రమంలో చిల్పూర్ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీధర్, పొగాకుల యాదగిరి కుటుంబ సభ్యులు, భక్తులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యక్లినిక్ ప్రారంభించిన ఎంపీపీ

దేవరుప్పుల, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) : దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మహిళా ఆరోగ్య క్లినిక్‌ను ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సావిత్రి మల్లేశం మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యలను ప్రారంభంలోనే గుర్తించి వాటికి సకాలంలో వైద్యం అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని అమలు చేశారని మహిళలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డిగూడెం సర్పంచ్ బిల్లా అంజమ్మ యాదవరెడ్డి, మెడికల్ ఆఫీసర్ పూజ, డాక్టర్ శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్ భాగ్యమ్మ, సంపూర్ణ, సంధ్య, కవిత, ఏఎన్ఎంలు వసంత, సృజన, భాగ్య, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, రామ్మూర్తి, ఆశా వర్కర్లు, బీఆర్ఎస్‌నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయండి

పాలకుర్తి, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) : ఈనెల 17న హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు రవీంద్ర ఉత్తమ్‌రావు దాల్వి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ వైస్ ఇన్‌చార్జి శోభారాణి, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నిజాం పాలన లాగే బీఆర్ఎస్ పార్టీకి విముక్తి కల్పించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈనెల 16, 17న హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలతోపాటు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సభకు సోనియాగాంధీ రానున్నట్లు ఆయన చెప్పారు. చారిత్రకమైన నేపథ్యం కలిగిన పాలకుర్తినత ప్రాంతానికి రావడం హర్షణీయమని, సభను విజయవంతం చేసేందుకు పాలకుర్తి నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో హాజరు కావాలని ఆయన చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. సమావేశంలో పీసీసీ అధికార ప్రతినిధి రియాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, ప్రభాకర్, రాంరెడ్డి, సురేష్‌నాయకులు నిరంజన్‌రెడినడ, మల్లారెడ్డి, జలగం కుమార్, మహేందర్‌రెడ్డి, హరీష్, రాజేష్‌నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడో సారి సీఎంగా కేసీఆర్

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



బచ్చన్నపేట, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) : తెలంగాణలో ముచ్చటగా మూడవసారి సీఎంగా కేసీఆర్ అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్య శిశుమాత కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు కొండంత అండ కళ్యాణలక్ష్మీ పథకం అని, ప్రజాసంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఈమధ్య జనగామ నియోజకవర్గంలో అయోమయ పరిస్థితి నెలకొందని, దీనికి అధిష్ఠానం ఇద్దరి ఎమ్మెల్సీలను కట్టడి చేశారని, సిట్టింగ్ ఎమ్మెల్యే ఉండగా ఎవరు డిస్టర్బ్ చేయవద్దని ముచ్చటగా మూడోసారి జనగామ నుంచి అధిక మెజార్టీతో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైద్యులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాలకుర్తి వార్త**

## స్వీప్ పై పలు గ్రామాల్లో ఓటర్లకు అవగాహన




స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) : జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, ఆర్డీవో వాసం రామ్మూర్తి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని శివునిపల్లి, కోమటిగూడెం, చాగల్లు గ్రామాలలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు సూచనల మేరకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) అనే అంశంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఓటర్లకు ప్రజాస్వామ్య వ్యవస్థనందు ఓటుహక్కు ప్రాముఖ్యత, ఓటింగ్ విధానం మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సూపర్‌వైజర్ ఆఫీసర్లు, బీఎల్ఓలు, కారోబార్‌లు, ఐకేపీ ఉద్యోగులు, గ్రామస్థాయి ఉద్యోగులు, గ్రామ ఓటర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



దేవరుప్పుల, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) : మండలకేంద్రంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండలకేంద్రానికి చెందిన బెలిదె శశిరేఖ–నర్సయ్య దంపతులు తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు వాటర్‌బాటిళ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని విద్యార్థులుఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు ఉమారాణి, ఉషారాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని విద్యార్థుల ర్యాలీ

కొడకండ్ల, సెప్టెంబరు 12 (ప్రభాతవార్త) : మండలకేంద్రంలో యాకన్న గోశాల ఆధ్వర్యంలో జడ్పీ పాఠశాలలో తెలంగాణ గోశాల ఫెడరేషనన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆదేశానుసారం హైస్కూల్ ప్రిన్సిపాల్ క్రేజియారాణి సహకారంతో ప్లాస్టిక్ నివారించడానికి విద్యార్థులు భాగస్వాములు కావాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ విద్యార్థులతో కలిసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్లాస్టిక్ నివారించడానికి తల్లిదండ్రులకు విద్యార్థులు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పి.వెంకటాద్రి, జి.చంద్రమౌళి, కె.కిష్టయ్య, స్థానిక యాకన్న గోశాల నిర్వాహకులు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# జర్నలిస్టు రామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-రామకృష్ణ కుటుంబానికి ఆర్థిక సాయం**

*గణపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రామకృష్ణ కుమారుడు చాణక్యకు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు, పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మందల అశోక్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుర్రం తిరుపతి గౌడ్, పోతర్ల మల్లిఖార్జున్ యాదవ్ తదితరులున్నారు.

## శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన రైతులు

*కాటారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలోని వీరాపూర్ శివశంకర్ ప్రాజెక్టు గత సంవత్సరం అధిక వర్షాలతో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. పంట నష్టం జరుగుతుందని సంబంధిత అధికారుతో మాట్లాడి ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు కేటాయించేలా కృషి చేసిన ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షరాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రైతులు గొడిసెల బాపు రెడ్డి, తిరుపతి రెడ్డి, వేమునూరి బాపు రెడ్డి, కిరణ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పెద్ది దమ్మయ్య, గగురు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రామకృష్ణ కుటుంబానికి ఆర్థిక సాయం

*గణపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



గణపురం మండలకేంద్రానికి చెందిన సీనీయర్ జర్నలిస్టు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి స్థానిక జర్నలిస్టులు ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయాన్ని రామకృష్ణ కుమారుడు చాణక్యకు అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, పావుశెట్టి శ్రీనివాస్, తంగళ్లపల్లి వెంకన్న, పసునూటి రవీందర్, దూలం కుమార్ గౌడ్, బత్తిని విష్ణుగౌడ్, కొమురాజు రమేష్, రౌతు కిషోర్, కొయ్యల గౌతమ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



అంగన్ వాడీల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని ఏఐటియూసీ డిమాండ్ చేసింది. కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్ హెల్పర్ అసోసియేషన్ ఏఐటియుసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈసందర్భంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్ అసోసియేషన్ ఏఐటియూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కుడుదుల వెంకటేష్ ముఖ్య అతిధిగా పాల్గొని నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ప్రభుత్వం తీరుపై ఎన్నోమార్లు ధర్నా చేసినట్లు చెప్పారు. సానుకూలంగా కూడా డిమాండ్‌లను తెలిపినట్లు పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడూటి చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ అంగన్‌వాడీ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు చెల్లించాలని కోరారు. ఫించన్ సౌకర్యం కల్పించాలని నిరసించారు.అంగన్‌వాడీలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు రవి పటేల్ బృందం సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆముదాలపెల్లి త్రివేణి, జిల్లా ప్రధానకార్యదర్శి ధరంసోత్ జ్యోతి, వంగల భాగ్యలక్ష్మీ, అల్లూరి ప్రతిభ, మోర్తాల రఘునమ్మ, దాసరపు కవిత, గొల్లపల్లి తిరుపతమ్మ, పాలకుర్తి కవిత, మాస పద్మ, బొడ్డు రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేటీకె ఓసీ-2 సందర్శన

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



కేటీకె ఓసీ-2 ఉపరితల గనిని డిఎంఎస్(యంఇసిహెచ్) సుధీర్ బైసారే మంగళవారం సందర్శించారు. ఓసీ-2 ప్రాజెక్టులో వాహనాలను తనిఖీ చేశారు ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వీరభద్ర కుల సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

*భూపాలపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం వీరభద్ర కుల సంఘాల భవన నిర్మాణానికి రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి భూపతి శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ..వీరభద్రమ కుల సంఘ భవన నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సంఘం తరుపున బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఉంటుందని రాష్ట్ర ముఖ్య సలహాదారులు మధూకర్ తెలిపారు. అలాగే సంచార జాతులు వెనుకబడిన కులాలు ఆర్థికంగా ఎదగాలని, దానికోసం రాష్ట్ర నాయకులు 25వ వార్డు క్లబ్ కార్యక్రమానికి కుల సంఘ మహంకాళి భూపతి కుమార్ జిల్లా నాయకులు అవగాహన కల్పించాలని కోరారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు, ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ప్రతి ఒకటి ప్రజలకు అందేలా చేసుకోవాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వీరభద్ర కుల సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు మధూకర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్లు నారాయణ, శారధ, సంజనపు స్వామి, జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, బి.రాములు, పట్టణ అధ్యక్షులు ఎం.మధూకర్, కే.రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

ఆటో డ్రైవర్‌లు నిబంధనలు పాటించాలని భూపాలపల్లి సిఐ రామ్‌నర్సింహ రెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులకు ట్రాఫిక్ నిబంధనల గుర్చి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఆటో డ్రైవర్ తప్పకుండా ఖాకి చొక్కా ధరించి డ్రైవింగ్ చేయాలని తెలిపారు. ప్రతి డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రయాణీకులను ఎక్కించుకునేటప్పుడు, దించేటప్పుడు ట్రాఫిక్‌లో ఇబ్బందులు కలగకుండా పద్ధతి పాటించాలని అన్నారు. అడ్డా దగ్గర సీరీయల్ విధానాన్ని పాటించాలని, ప్రతి ఆటో వెనుక టాప్ నెంబర్ ఉండాలని అన్నారు. మద్యం సేవించి ఆటో నడిపితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆటోకు సంబంధించిన పేపర్ క్లియర్‌గా ఉంచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ దాడి మల్లయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలవేణి అశోక్, అర్బన్ అధ్యక్షులు దొంగల రమేష్, జంగేడు కాసీంపల్లి అడ్డా అధ్యక్షులు నోముల సంపత్, ఎక్స్‌రోడ్ అధ్యక్షులు బొడ్డుపల్లి రవి, అల్వాల అంజయ్య, చొప్పరి రమేష్, సల్వాల రాజకుమార్, హనుమకొండ దయాకర్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ప్రధాని త్వరగా నిర్ణయం తీసుకోవాలి

**-పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలి**

**-ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ కుమార్ మాదిగ**

*భూపాలపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణపై ప్రధాని నరేంద్ర మోడీ త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఈనెల 18నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట మొదటి రోజు నిరాహర ధీక్షలను ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ గాజుల భిక్షపతి మాదిగ ధీక్షలను ప్రారంభించారు. ధీక్షలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దొర్నాల రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ అంతడుపుల సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కాల్వ రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్ట కన్వీనర్ దొర్నాల భరత్ మాదిగ, మారంచపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్ర భద్రయ్య, నాయకులు కల్లెపల్లి కుమార్, నోముల సంతోష్, చింటూ, రేణికుంట్ల రాజకుమార్, కొయ్యడ ప్రభాకర్, కుమ్మరి అనిల్, ఎంఎంఎస్ నాయకురాలు చిలువేరు కవిత, కడప ప్రియాంక, కళ్లపల్లి పూజ, చిలువేరి వనిత, కార్తీక్, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, పిసిసి సభ్యుడు చల్లూరి మధు, బుర్ర కొమురయ్య, దాట్ల శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్, పిప్పాల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీనివాస్, ఫృధ్వీ, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనకు కృషిచేయాలి

*తొర్రూరు రూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త*

ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని మండలంలోని అమ్మాపురం పాఠశాల ప్రధానోపాద్యాయుడు లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడడం వలన వాతావరణ కాలుష్యం దెబ్బతింటుందన్నారు. ప్లాస్టిక్‌ను వాడి పడేసిన తర్వాత భూమిలో కరిగిపోకుండా భూసారాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ప్రతి అవసరానికి గొనె సంచులను వాడాలన్నారు. ప్లాస్టిక్ మహామ్మారిని నిర్మూలించుటకు ప్రతి ఒక్కరు కంకణబద్దులై ఉండాలన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయుడు మురళీకృష్ణ, ఉపాద్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తిరుగబడుదాం.. తరిమికొడుదాం :అంజయ్య

### -17న తుక్కుగూడలో జరిగే విజయభేరి సభను జయప్రదం చేయాలి



*మహబూబాబాద్, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలపై తిరుగబడాలని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని తరిమికొడుదామని మహబూబాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇటీవల మహబూబాబాద్ జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షునిగా ఎన్నికైనా రాంశెట్టి వీరెందర్, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన గూడూరు మండలానికి చెందిన కత్తి స్వామిని, నెల్లికుదురు మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా యాదారెడ్డిలు ఎన్నికైన సందర్భంగా వారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17న హైద్రాబాద్‌లోని తక్కుగూడలోని రాజీవ్ ప్రాంగాణంలో జరిగే విజయభేరిసభను జిల్లా నుండి భారీ ఎత్తున కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. మండలాల నుండి, గ్రామాల నుండి అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ విజయభేరి సభకోసం ఎల్‌బి స్టేడియాన్ని అడుగగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులతో నిరాకరింపచేసేలా చేసి సభను జరుగకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు. అయితే తక్కుగూడ రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా 200ఏకరాల స్థలాన్ని స్వచ్ఛందంగా సభకోసం ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ఈ సభకు ముఖ్య అతిధిగా మాజరవుతున్నారని ఆమెకు ఘనస్వాగతం పలుకాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 5వేలకు పైగా కార్యకర్తలను తరలించాలని ఆయా మండలాల బాధ్యులకు పిలుపునిచ్చారు. మాజీ కేంద్రం మంత్రి బలరాంనాయక్ ఏఐసిసి వ్యవహారాల కమిటీ చైర్మన్, మ్యానిఫెస్టో కమిటీ సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో నియోజకవర్గంలో బలరాంనాయక్ ఆద్వర్యంలో పలు కార్యక్రమాలు చేయడానికి ఈ పదవులు ఎంతగానో దోహదపడుతాయన్నారు. 2014 కంటే ముందు అనేక సంఘాలు నిర్వహించిన సకలజనుల సమ్మె, మేధావుల కృషి, 1200మంది విద్యార్థుల బలిదానాలు జరుగగా ఇకముందు ఇలాంటివి జరుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సోనియాగాంధీ తెలంగాణను ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ఇస్తే ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని సోనియాగాంధీ కాళ్ల ముందు మొక్కరిల్లారని, నేడు ఉన్న బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ మోసపూరిత మాటలతో అటు సోనియాగాంధీని, ఇటు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని నమ్మించి చివరకు తానె గద్దెనెక్కి నియంతలా పాలన సాగిస్తున్నాడని తీవ్రంగా విమర్శించాడు. ఏ ఒక్క పతకాలు కూడా రాష్ట్రంలో అమలు చేయకుండా కాలం వెల్లదీస్తున్నాడని మండిపడ్డాడు. దళితబంధు, గృహలక్ష్మి తదితర సంక్షేమ పథకాలను స్థానిక ఎమ్మెల్యేకు భజన చేసే పక్కన ఉండే పార్టీ అనుచరులకే ఇచ్చారని అసలైన అర్హులకు ఇవ్వడం లేదని ఆరోపించాడు. ఆనాడు ఇందిరాగాంధీ పొడురైతులకు పట్టాలు ఇస్తే ఈనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కొని తిరిగి వాటిని పంపిణీ చేస్తున్నామని చెప్పి కొంతమందికే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ఈ నెల 17న జరుగబోయే సభలో బిసి, మైనార్టీ డిక్లరేషన్‌ను ప్రకటించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో రాగానే రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ కనెక్షన్‌లు, నిరుద్యోగభృతి కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ నిజాం పరిపాలనను అంతచేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో కేసీఆర్ కుటుంబ పాలనను తరిమికోట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రమేష్, శ్రీను, ప్రసాద్, రియాజ్, గాడిపెల్లి వెంకన్న, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట బిజెపి అభ్యర్థిగా ఎల్లి నాగలక్ష్మి దరఖాస్తు



*మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ బిజెపి పార్టీ అభ్యర్థిగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు, మండల వైస్ ఎంపిపి ఎల్దిమల్లయ్యగౌడ్ సతీమణి ఎల్ది నాగలక్ష్మి ధరఖాస్తు చేసుకున్నారు. . ఆదివాసి(ఎస్టి) సామాజిక వర్గానికి చెందిన నాకు అవకాశం కల్పించాలని ఆమె కోరారు. ప్రస్తుతం నేను అమనగల్ గ్రామ శివారు బలరాంతండాలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్నానని నా సొంత నియోజకవర్గం ఇదేనని అన్నారు. గూడూరు మండలం ఊట్ల మట్వాడకు చెందానని, మాది రాజకీయ కుటుంబం నేపథ్యం ఉందని నా సొదరుడు గతంలో ఎంపిటిసి చేసి ప్రజాసేవ చేసిన చరిత్ర ఉందన్నారు. నేను కూడా పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నానన్నారు. ప్రజల మన్ననలు పొందిన నాకు మానుకోట బిజెపి టికెట్ కేటాయిస్తే ఉద్యోగానికి రాజీనామ చేసి ప్రజా సేవ చేస్తానని అన్నారు. ఆదివాసీ వర్గానికి చెందిన నాకు ఆదివాసీలు సుమారు 30వేల ఓటర్ల మద్ధతుతోపాటు నా భర్త గౌడకులస్థుల మద్ధతు కూడా ఉందని, బిసి సామాజిక వర్గానికి చెందిన సుమారు 50వేల ఓటర్ల మద్ధతు కూడా ఉందని మహిళా సం ఘాలు, ఇతర సంఘాలకు చెందిన 60వేల ఓటర్లు సంపూర్ణ మద్ధతు ఇస్తారని తెలిపారు. వారందరి మద్దతుతో మహబూబాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## సమస్యలు పరిష్కారమయ్యేవరకు సమ్మె



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్12, ప్రభాతవార్త*

అంగన్వాడీ టీచర్‌ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను కొనసాగిస్తామని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి, సిఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, అంగన్వాడీ యూనియన్ నేతలు ఎల్లారీశ్వరీ, స్నేహబిందులు అన్నారు. ఆంగన్వాడీ చేపట్టిన సమ్మె మంగళవారానికి రెండవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీలను అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని భయపెట్టి సమ్మెను ఆపలేరన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, కరోనా కష్టకాలంలో అంగన్వాడీలు చేసిన పాత్ర మరువలేనిదన్నారు. వెంటనే రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీలను పర్మినెంట్ చేస్తూ రూ.26వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని, పదవి విరమణ కింద అంగన్వాడీ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, నర్రా శ్రావణ్, కుమ్మరికుంట్ల నాగన్న, మంద శంకర్, పెరుగు కుమార్, లలిత, లక్ష్మినర్సమ్మ, సౌమ్య, ప్రేమలత, అండాలు, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## షోయబుల్లాఖాన్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

*మహబూబాబాద్, సెప్టెంబర్12, ప్రభాతవార్త*



అక్షరయెధుడు షోయబుల్లాఖాన్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని టియుడ బ్ల్యూజె (ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ సాను కూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు నిర్ణయం తీసుకోవడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు జర్నలిస్ట్ యూనియన్ నాయ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్, విగ్రహ ఆవిష్కరణ కమిటీ కన్వీనర్ ఆవుల యుగేందర్, వీరం టిముఖేష్, రావూరి ప్రశాంత్, గుండోజు శ్రీనివాస్, అక్రమ్‌లు పాల్గొన్నారు.

## వికలాంగులపై ప్రభుత్వం చిన్నచూపు

*కురవి, సెప్టెంబర్12, ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం దివ్యాంగులపై చిన్నచూపు చూస్తుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాజా అన్నారు. మంగళవారం మొద్దుల గూడెంలో రడం సారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. బిసిలకు, మైనార్టీలకు రూ.లక్ష ఇచ్చిన విధంగా వికలాంగులకు కూడా ఇవ్వాలన్నారు. దివ్యాంగులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు అందజేయాలన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అన్ని సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో గౌరమ్మ, ముత్తినేని సీతయ్య, బత్తిని వెంకన్న, రవీందర్, మహేష్, పద్మ, మనమ్మ, వెంకన్న, విజయలక్ష్మి, సుభద్ర, లక్ష్మయ్య, ఉప్పలయ్య, యాకయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కోతుల బెడద లేకుండా చేస్తాం: రామ్మోహన్‌రెడ్డి



*మహబూబాబాద్, సెప్టెంబర్12, ప్రభాతవార్త*

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో కోతుల బెడద లేకుండా చేస్తామని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొతుల పట్టే కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. మున్సిపాలిటి పరిధిలో కోతుల బెడద ఎక్కువ కావడంతో కోతులు పట్టె వారిని పిలిపించడం జరిగిందని మున్సిపాలిటిలో కోతులు లేకుండా అన్నింటిని పట్టడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటిలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కోతులను పట్టణం నుండి తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టణంలోని అన్నివార్డులలో స్థానిక కౌన్సిలర్‌ల సమాచారం మేరకు వార్డుల్లో ఒక ప్రాంతంలో బోను ఏర్పాటు చేసి కోతులను పట్టించడం జరుగుతుందన్నారు. కోతులను పట్టించడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి పాల్గొన్నారు.

## రైల్వే జీఎంను కలసిన బలరాంనాయక్

*మహబూబాబాద్, సెప్టెంబర్12, ప్రభాతవార్త*



మ హ బూ బా బా బాద్‌లో పలు రైళ్ల హాల్టిం గ్ కొరకు, ఇటీవల కేసముద్రంలో రద్దు అయిన రైళ్లను పునరుద్దరిం చడం కోసం మంగళవారం రైల్వే జీఎంను మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్ సికింద్రబాద్‌లో కలిశారు. జిల్లాలోని మహబూబాబాద్, కేసముద్రం రైల్వేస్టేషన్‌లలో గతంలో ఆగుతూ వస్తున్న రైళ్లు ఆగకుండా వెళ్తున్నందున తిరిగి మరల వాటిని కేసముద్రంలో ఆగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేసముద్రంలో సింగరేణి, పుషపుల్, నాగపూర్, మచిలీపట్నం, మణుగూర్, కొల్లాపూర్, పద్మావతి, సాయినగర్ షిర్డి తదతర రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో గరిబ్‌రద్, ఏపి ఎక్స్‌ప్రెస్, నర్సాపూర్ నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్, వందేభారత్‌లాంటి రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. రైల్వే జీఎం సానుకూలంగా స్పందించి దానిపై చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు తెలిపారు.

## గడువులోగా మెడికల్ కళాశాల పనులు పూర్తిచేయాలి



*మహబూబాబాద్, సెప్టెంబర్12, ప్రభాతవార్త*

మెడికల్ కళాశాల పనులను వేగవంతంగా చేపట్టాలని, పనులలో జాప్యం తగదని కలెక్టర్ శశాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, ఆసుపత్రి నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో సందర్శించి పరిశీలించారు. పనులు జాప్యం చేయడం తగదన్నారు. పనులు జాప్యం జరుగకుండా ఉండాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరం అన్నారు. నవంబర్ మొదటివారంలోగా పూర్తిచేసి నివేదిక అందజేయాలన్నారు. కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జిల్లా హాస్పిటల్స్ పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డి.ఈ శ్యామ్‌సింగ్, డిఈ శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటు పడుదాం

ఇనుగుర్తి,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని మహాలక్ష్మి గోశాల నిర్వాహకులు లకావత్ రమేష్ అన్నారు.మంగళవారం తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆదేశాల మేరకు మహేశ్వరీ గోశాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో ప్లాస్టిక్ జాతీయ ప్లాస్టిక్ ఫ్రీ దినోత్సవంను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి,ప్లాస్టిక్ వలన కలిగే నష్టాల గురించి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రస్తుతం ప్లాస్టిక్ పర్యావరణానికి పెద్ద సమస్యగా మారింది.ప్లాస్టిక్ వాడకంలేని పర్యవరణాన్ని ప్రపంచం కోరుకుంటుందన్నారు.ప్రతి రోజు ప్రతి చిన్న వస్తువును కొనుగోలు చేసినా,క్యారి బ్యాగ్ రూపంలో వాడకం పెరిగిపోతుండటంతో, తెలియకుండానే ప్రమాధాన్ని మనకుమనమే వెంట తెచ్చుకుంటున్నామన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వచ్చి ప్లాస్టిక్‌కు పారదోలి,ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషిచేద్దామన్నారు.గత సంవత్సరాలుగా



మహేష్ అగర్వాల్ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషిచేస్తుండటం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు,విద్యార్థులు,గోశాల నిర్వాహకుల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నెల్లికుదురు** : మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆదేశాల మేరకు శ్రీసంత్‌సేవాలాల్ గోశాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో ప్లాస్టిక్ జాతీయ ప్లాస్టిక్ ఫ్రీ దినోత్సవంను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి,వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు,గోశాల నిర్వాహకులు గుగులోతు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట** : మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆదేశాల మేరకు శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో ప్లాస్టిక్ జాతీయ ప్లాస్టిక్ ఫ్రీ దినోత్సవంను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి,వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు,గోశాల నిర్వాహకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగర** : మండలంలోని అవుతాపురం గ్రామంలో మంగళవారం తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆదేశాల మేరకు మహేశ్వరీ గోశాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులతో ప్లాస్టిక్ జాతీయ ప్లాస్టిక్ ఫ్రీ దినోత్సవంను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి,వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు,గోశాల నిర్వాహకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## పులి తిరుగుతుందన్న వదంతులు నమ్మొద్దు : ఎస్సై

నెల్లికుదురు,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గుట్ట శివారులో పులి సంచారం చేస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని,ఈ క్రమంలో శ్రీరామగిరితోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఆందోళనలకు గురికావద్దని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా 'వార్త'తో మాట్లాడుతూ...శ్రీరామగిరి గుట్ట ప్రాంతంలో పులి తిరుగుతున్నట్లు వస్తున్న సమాచార మాధ్యమంలు దృష్ట్యా తాము గుట్ట పరిసరాల్లో పరిశీలించామని పులి తిరుగుతున్నట్లు ఆనవాల్లు ఏమి లేవని ప్రజలు నిర్భయంగా ఉండాలని సూచించారు.

**అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : ఎస్సై**

మండలంలోని ఆకేరువాగు పరిసర ప్రాంతాల నుండి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని మునిగలవీడు గ్రామంనకు సంబందించిన ఆకేరువాగులోకి ఇసుకు ట్రాక్టర్లు దిగకుండా జేసిబితో కందకం తీశామన్నారు.ఇటీవలే మండల కేంద్రం,బ్రాహ్మణకొత్తపెల్లి శివార్లలోని ట్రాక్టర్లు దిగకుండా కందకం తీశామని,ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాను చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా యాదవరెడ్డి

నెల్లికుదురు,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన ఎడెళ్ళ యాదవరెడ్డిని నియామకం చేసినట్లు టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన యాదవరెడ్డి మాట్లాడుతూ....పార్టీలో తాను క్రియాశీలకంగా విదులు నిర్వహిస్తున్న క్రమంలో పార్టీ గుర్తించి నాకు ఈ అవకాశం ఇవ్వడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నామన్నారు.రాబోవు రోజుల్లో కాంగ్రేస్ పార్టీ బలోపేతంతోపాటు పార్టీని అధికారం దిశలో తీసుకరావడానికి శక్తివంచన లేకుండా తన కర్తవ్యం నిర్వర్తిస్తామన్నారు. తన నియమకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, జిల్లా,మండల నాయకులు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## పార్టీలకు అతీతంగా దళితబంధు కేటాయించాలి

నెల్లికుదురు,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామంలో పార్టీలకు అతీతంగా అర్హులైన దళితులకు దళితబంధు, గృహలక్ష్మి ఇవ్వాలని గ్రామానికి చెందిన దళితులు కడారి ఐలయ్య, నాగయ్య, వెంకన్న,సురుగు మల్లయ్యలు అన్నారురు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....జిల్లా కలెక్టర్ శశాంక్‌కు గ్రీవెన్సు సెల్‌లో వినతిపత్రం అందించినట్లు మేము కలెక్టర్‌కు చేసిన విన్నపాన్ని గుర్తించి కలెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడిని పిలిచి వెంటనే అర్హులైన వారికి మాత్రమే దళితబంధు,గృహలక్ష్మి చెందే విదంగా స్వయంగా గ్రామానికి వచ్చి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచినట్లు తెలిపారు.అధికారులు స్పందించి ఇప్పటికైన అర్హులను గుర్తించి పార్టీలకు అతీతంగా దళితబంధు,గృహలక్ష్మి లబ్దిదారులను ఎంపిక చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**నర్సింహులపేట** : అర్హత కలిగిన దళితులందరికి దళితబంధు వర్తింపచేయాలని సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....దళితబంధు అవకతవకులపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేటినుండి రిలే నిరహార దీక్షలు చేయపోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి చేరిన కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు రూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త



మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన క్యాంపు కార్యాయలంలో వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సొంతగ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లోకి చేరారంటే పరిస్థితి ఎలా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి కాలం చెల్లిందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పించి కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో ఎద్దు మల్లయ్య, మంచ బిక్షం, గజ్జి యాకయ్య, గాజు ఉప్పలయ్య, ఎద్దు అయిలయ్య, ఎద్దు వెంకన్న, వెంకన్న, చెవుల వెంకన్న, రమేష్, సురేష్, శ్రీను, రాములు, వెంకన్న, కొమురయ్య, రాజమల్లు, లింగరాజు, వెంకన్న, నర్సయ్య, అరువయ్య, సూరి, యాదగిరి, మహేందర్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు ఎక్కువైతున్నాయి

**-కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీరెడ్డి**

పెద్దవంగర, సెప్టెంబర్12, ప్రభాతవార్త



రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు రోజురోజుకు ఎక్కువైతున్నా యని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని రెడ్డికుంటతండా కాంగ్రెస్‌పార్టీకిచెందిన ఉపసర్పంచ్ బానోత్ కోట్లానాయక్‌ను భయభ్రాంతులకు గురిచేసి చెక్‌పవర్ రద్దుచేస్తామని బేదిరించి బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడం జరిగిందన్నారు. విషయం తెలుసుకొని అతనితో మాట్లాడి ఎలాంటి భయాందోళనలకు గురికావొద్దని కాంగ్రెస్‌పార్టీ అన్నివేళల అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సర్పంచ్ జగ్గానాయక్, యాకుబ్, గోపాల్, బిక్షం, వార్డు గోపాల్, నరేందర్, గవాస్కర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

నర్సింహులపేట,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని కొమ్ములవంచ శివారు దుబ్బతండాకు చెందిన గుగులోతు పాప మృతి చెందటంతో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ మృతదేహనికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దేవేందర్, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, గ్రామ సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు,గ్రామపార్టీ మైదం అధ్యక్షులు, జిల్లా రైతు కమిటీ సభ్యులు సురేష్,రామన్న, సలుగు వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ,పృథ్వీ,రవి,జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతకు సన్మానం

తొర్రూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది న ఉపాధ్యాయుల కు పద్మశాలి టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో ఘనంగా సన్మానం చేశారు.దేవరుప్పుల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న రాపోలు ప్రభాకర్ రాష్ట్రస్థాయి,వేముల శ్రీనివాస్ జిల్లాస్థాయి అవార్డు పొందడంతో తొర్రూరు మండల పిటీడబ్ల్యూఏ, వాకర్స్ అసోసియేషన్, తొర్రూరు మండల పద్మశాలి సంఘము, పోపా, యువజన, మహిళ పట్టణ సంఘాలు, బాల్య మిత్రులు, బంధువులు, తొర్రూరు, రాయపర్తి ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాకర్ బాల్యం నుండి కష్టపడి చదివి అంచలంచలుగా ఎదుగుతూ ఈ స్థాయికి చేరుకున్నారని, ఉన్నత విద్యావంతుడు విద్యార్థులకు సమాజానికి ఆదర్శప్రాయమని, రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు రావడం పద్మశాలి సమాజానికి గర్వకారణమని అన్నారు. రవి, శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు,ఉమేష్,వెంకటేశ్వర్లు,ఉష,పులెందర్,సోమయ్య ,సోమశేఖర్,ఈశ్వర్,రమేష్,రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతరులు ధరఖాస్తు చేసుకున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

### ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకం ప్రతి లబ్ధిదారునికి మంజూరు చేయాలి

**కొత్తగూడ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

గిరిజనులతో ఏండ్ల తరబడి గిరిజనేతరులు వున్న ప్రాంతాలలో పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు కల్పించాలని, అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకం ప్రతి లబ్ధిదారునికి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అధ్యక్షతన మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి అక్కడి నుండి ర్యాలీగా వెళ్లీ తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తహశీల్దార్ రమాదేవికి పలు డిమాండ్ల తో కూడి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం క్రింద ఇల్లు కావాలని ధరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి ఇల్లు మంజూరు చేయాలని అలాగే ప్రతి గ్రామ పంచాయితీలో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమక్షములో గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారిని నిర్ణయించాలని అలాగే ప్రభుత్వం ప్రకటించిన ఇతర పథకాలు అన్నింటిని కూడ ఎలాంటి పక్షపాతం లేకుండా ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. గృహలక్ష్మి పథకాన్ని అధికార పార్టీ బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే వర్తిస్తుంది అని అధికార పార్టీ నాయకులు గ్రామాలలో ప్రజలను గందరగోళం చేస్తున్నారన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలకు అస్కారం లేకుండా ప్రభుత్వ అధికారులు పనిచేయాలని కోరుతున్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చేది ఖాయమని వచ్చాక పార్టీ ప్రజలకు అన్ని పథకాలు ప్రతి ఇంటికి చెరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, పిసిసి నాయకులు చల్లా నారాయణరెడ్డి, వజ్జ సారయ్య, కంగాల నాగేశ్వరావు, గోవింధాపురం సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఉల్లెంగుల రమేష్, కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, లావణ్య వెంకన్న, ప్రశాంత్ యాదవ్, బిట్ల శ్రీను, ఎండీ పాషా, బోడ ఈర్య, గుమ్మడి సమ్మయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

### గూడూరులో రెండో రోజు సమ్మె

**గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లు, హెల్పర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని, తమ డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు గూడూరులో



చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి రెండ వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రాజక్టు అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతమ్మ, రఫియాలు మాట్లాడుతూ అంగన్వాడీల సర్వీసులు రెగ్యులర్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటు ్యటి చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేసారు. ఇంకా పలు డిమాండ్లతో సమ్మె చేపట్టిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు గూడూరు మండల పరిషత్ కార్యాలయ సమీపంలో జాతీయ రహదారిపై టెంటు వేసి ధర్నా నిర్వహిస్తున్నారు. ఈనెల 11న మొదటిరోజు శిబిరానికి కాంగ్రెస్ బ్లాక్, మండల నాయకులు తమ సంఘీభావం ప్రకటించారు.

# అంగన్‌వాడీ టీచర్లకు అండగా ఉంటాం : కాంగ్రెస్



**కొత్తగూడ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కొత్తగూడ సెక్టార్ ఏడబ్ల్యూటీఎస్ టీచర్లు నిరవధిక సమ్మో రెండోవ రోజు చేస్తున్నారు. వారికి మద్దతుగా ములుగు నియోజక వర్గ ఎమ్మెల్యే దనసరి అనసూయ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న సమ్మెవద్దకు చేరుకొని వారికి మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు చాలిచాలని జీతాలతో బ్రతకడం కష్టంగా ఉందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలసరి వేతనం రూ. 26 వేలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీలు మండల నాయకులు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు

# రైతాంగ సాయుధ పోరాటంలో ఊరుకో చరిత్ర ఉంది




**కేసముద్రం రూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఊరుకో చరిత్ర ఉందని (ఎం)సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 10నుండి 17వరకు వార్షికోత్స వాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మండలంలోని అమీనాపురంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం రాజును సైతం తరిమికొట్టడం జరిగిందన్నారు. సాయుధ పోరాట గడ్డ వరంగల్ జిల్లా కమ్యూనిస్టు నాయకులకు తల్లిలాంటిదన్నారు. ఈ పోరాటంలో లక్షలాది మందికి ఎర్రజెండా సమక్షంలో భూములను పంచడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో సుమారు 4వేల మంది తమ ప్రాణాలు అర్పించారన్నారు. పోరాటంతో సంబందంలేని వారు ఈరోజు సాయుధ పోరాటం గురించి మాట్లాడడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ బిచ్చానాయక్, దండు అజయ్, నగేష్, శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్12, ప్రభాతవార్త**



మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన చేన్నబోయిన సతీష్ ఇంట్లో మంగళవారం ప్రమాధవశాత్తు షాట్‌సర్క్యూట్ కావడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో ఉన్న బియ్యం, గిన్నెలు, దుస్తులు, టివి, ఫ్యాన్, నిత్యవసర సరుకులు అన్ని కూడా పూర్తిగా కాలిపోయాయి. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం మాది అని ప్రభుత్వం తనను ఆదుకోవాలని సతీష్ వేడుకున్నాడు.

# రామక్క కుటుంబానికి పరామర్శ

**గంగారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



మండలంలోని కామారం గ్రామానికి చెందిన సనప రామక్క ఇటీవల మృతి చెందగా టిఎస్‌ఎటఎఫ్ నాయకులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో టిఎస్‌ఎటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిద్ధబోయిన భిక్షమయ్య, ముడిగ రామచంద్రు, ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కం లక్ష్మీనర్సు, భద్రాద్రి జిల్లా టిఎంఎటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చాపల రేమష్‌బాబు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యమెందుకో ..?

- -తూ.. తూ .. మంత్రంగా చిన్నపాటి వైద్యశిభిరం
- -రంగాపురం పరిధి గ్రామాలలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు
- -మలేరియా సిబ్బంది నిర్లక్ష్యం .. వైద్యుల పక్షపాతం
- -పల్లెల్లో జ్వరం పీడితులకు వైద్యమోనారాయణే ..
- -ఇప్పటికి ఇద్దరు మృత్యువాత పడినా జిల్లా వైద్యులకు పట్టింపే లేదు

**మేడారం ప్రభాతవార్త :**

ప్రజలు డెంగ్యూ, మలేరియా జ్వరాల భారిన వైద్యం అందక మృత్యు వాత పడుతున్నారు. ప్రజలకు వైద్యం అందించి కాపాడుకుందామనే ఆలోచన వైద్యులకు లేదు. మలేరియా సిబ్బంది స్థానిక వైద్య సిబ్బంది రోగుల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటున్నారు. 15 రోజుల క్రితం మండలంలోని రంగాపురం, ఎస్సీ కాలనీకు చెందిన నర్సింగారావు అనే యువకుడు డెంగ్యూతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఇదే గ్రామంలోని ఎస్సీ కాలనీలో డెంగ్యూ జ్వరాల భారిన పడిన రోగులు చాలా మంది ఉన్నారు. మంగళవారం జ్వరం విషమించి ఇద్దరు మహిళలు ఏటూరునాగారం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళి వైద్యం చేసుకుని ఇంటికి చేరుకున్నారు. వాళ్ళ కుటుంబసభ్యులు వెమ్మటి ఉండి వైద్యం చేయించారని విలేకర్లకు తెలిపారు. గ్రామాలలో డెంగ్యూ జ్వరాలు, ప్రబలుతున్నాయి. స్థానికంగా గ్రామాలను సందర్శించి వైద్యం అందించిన దాఖలాలు లేవంటున్నారు. గంగాపురం ఎస్సీ కాలనీలో డెంగ్యూ బాధితులు చాలా మంది మంచం పట్టారని కాలనీ వాసులు తెలిపారు. రంగాపురం పల్లెల్లో కూడా జ్వరం పీడితులు నోట్ల మంచినీళ్ళు పొయ్యలేని పరిస్థితి ఉందంటున్నారు. జ్వరం పీడితులను కుటుంబసభ్యులు ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకువెళ్ళి వైద్యం చేయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా దోమల బెడదను నివారించుటకు తగిన చర్యలు తీసుకుని జ్వరాల భారి నుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# నూతనంగా ఎన్నికైన నాయకులకు సన్మానం

**గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నేతలుగా నూతనంగా ఎన్నికైన వారిని కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కత్తి స్వామి, ఎస్సీసెల్, ఎస్టీసెల్, బిసిసెల్, మైనారిటీసెల్ అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన కందిక శంకర్, గుగులోతు బాలునాయక్, యాకయ్య, సయ్యద్‌హుసేన్, కిసాన్‌సెల్ తండ యాకాంబ్రం, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు భూక్య కిషన్‌లను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌తో పాటు యాకుబ్‌పాషా, బీరం శ్రీపాల్‌రెడ్డి, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, కన్నెబోయిన వెంకన్న, రాములు, కుమారస్వామి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# రద్దయిన రైళ్లను పునరుద్దరించాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

కేసుమద్రం రైల్వే స్టేషన్ నుండి రద్దు చేసిన రైళ్ల సేవలను వెంటనే పునరుద్దరించాలని మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్ డిమాండ్ చేసారు. ఈమేరకు సికింద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే జిఎంను మంగళవారం ఆయన కలిసి మాట్లాడారు. కేసముద్రంలో సింగరేణి, పుష్‌పుల్, నాగపూర్, మచిలీపట్నం, మణుగూర్, కొల్లాపూర్, పద్మావతి, సాయినగర్ షిర్డి తదితర రైళ్లను ఇటీవల రద్దు చేసారని, వాటిని వెంటనే పునరుద్దరించాలని కోరారు. అదేవిధంగా కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మహబూబాబాద్ స్టేషన్‌లో కూడా హాల్టింగ్ ఇవ్వాలని బలరాంనాయక్ విజ్ఞప్తి చేసారు.



## మహిళల ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్న సీఎం కేసీఆర్

### మహిళ ఆరోగ్య క్లినిక్‌ను ప్రారంభించిన మంత్రి దయాకర్‌రావు

**పాలకుర్తి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** మహిళల ఆరోగ్యంపట్ల రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహిళ ఆరోగ్య క్లినిక్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సి ందిగా వైద్యాధికారులను ఆదేశించారు. మహిళల ఆరోగ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా విడతల వారిగా మొత్తం 1200 మహిళా క్లినిక్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో మొదటి విడతలో రెండు మహిళా ఆరోగ్యకేంద్రాలు (స్టేషన్‌ఘన్‌పూర్, ఇప్పగూడెం) ఏరానపటు చేసి ఇప్పటివరకు 2564మందికి పరీక్షలు చేసి 251మందిని జిల్లా కేంద్రానికి రెఫర్‌చేయడం జరిగిందన్నారు. జనగామ జిల్లాలో ఐదు మహిళా ఆరోగ్యకేంద్రాలు పాలకుర్తి, దేవరుప్పుల, లింగాలఘణపురం, బచ్చన్నపేట, ధర్మకంచలో ప్రారంభించేందుకు అనుమతి రాగా మంగళవారం పీహెచ్‌సీలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ మంగళవారం ఉమెన్ క్లినిక్‌లు అందుబాటులో ఉంటాయని, ఈ క్లినిక్‌ల ద్వారా మహిళలకు ప్రత్యేకంగా టెస్ట్‌లు చేస్తారని తెలిపారు. 57రకాల పరీక్షలు చేసి చికిత్సతోపాటు ఉచిత మందులు అందిస్తారని అన్నారు. న్యూట్రిషన్ కిట్లను కూడా అందచేస్తున్నదని, ఆరోగ్యలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తుందని, గతంలో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో అనేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వైద్యసేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ సుహాసిని, జిల్లా వైద్యాధికారి ప్రశాంత్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## కస్తూర్భా అందని ద్రాక్షేనా!

**తరిగొప్పుల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** పేద బాలికలకు ఉన్నత చదువులను అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1.5కోట్ల నిధులతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మండలకేంద్రంలో అన్ని వసతులతో నిర్మితమైంది అయినా ప్రారంభానికి మాత్రం ముందడుగు పడడం లేదు. భోజనహాలు, తరగతి గదులు, ప్రయోగశాల గదులు తదితర వసతులతో పాఠశాల పూర్తయినా కూడా విద్యార్థులకు అందుబాటులోకి రావడంలేదు. ప్రస్తుత విద్యార్థినుల సంఖ్య 184ఉండగా మండలకేంద్రానికి కస్తూర్బా పాఠశాల మంజూరు కావడంతో కొద్దిరోజులు అద్దె భవనాలలో విద్యార్థులకు విద్యాబోధనలు అందించారు. తరువాత న్మెట మండలపరిధిలోని మాన్సి ంగ్‌తండా కేజీబీవీ పాఠశాలకు అనుసంధానం చేయడంతో అది అందని వసతులతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. నిర్మిత పాఠశాలలో బాలికల రక్షణ విషయంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే జిల్లా కలెక్టర్‌తోపాటు సంబంధిత అధికారులు దృష్టిసారించి త్వరిగతిన పనులు పూర్తిచేయించి సాధ్యమైనంత త్వరగా పాఠశాలను అందుబాటులోకి తీసుకరావాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## ప్రభుత్వం సహకారం అందిస్తున్న లక్ష్యసాధనలో వెనుకడుగు

### రైతుల అవసరాలను గుర్తించాలి
### మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధిలో పోటీపడాలి
### ఎఫ్‌పిఓల సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** ఆర్థిక పురోగతి సాధించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుంటే ఎఫ్‌పిఓలు మాత్రం లక్ష్మాన్ని చేరుకోవడం లేదని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ రాష్ట్ర ప్రాజెక్టు అధికారులు వైఎన్ రెడ్డి రజితలతో కలిసి మంగళవారం సందర్శించారు.ముందుగా చెన్నారావుపేట గ్రామంలో బ్యాంకుల లికేజీ శ్రీనిధి ద్వారా రుణాలు పొందిన కుసుమ మేకల సరిత గృహాలను సందర్శించారు.వారు నడుపుతున్న స్వయం ఉపాధి పథకాలు ఎలా కొనసాగుతున్నాయో తెలుసుకున్నారు.వీటివల్ల ఏ మేరకు లాభం జరిగిందో ప్రశ్నించారు.ఇందుకు వారి సమాధానం పట్ల ప్రిన్సిపల్ సెక్రెటరీ అసంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రైతుల అవసరాలను గుర్తించి పరికరాలు అందుబాటులో ఉండాలన్నారు. మహిళలు పొదుపుతో పాటు ఆర్థిక అభివృద్ధిలో రాణించాలన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని వినియోగించుకుంటూ ఆదర్శంగా నిలవాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పంటల కొనుగోలు సమర్ధవంతంగా జరగాలన్నారు.ఇతర జిల్లాల్లో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు ఎంతో విజయవంతంగా నడుస్తుంది అన్నారు.అలాంటిది ఇక్కడ వెనుకబడడం సరికాదన్నారు.ఇకనైనా సమాఖ్య బాధ్యులు అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సంపత్ రావు, ఏపీ డి శ్రీనివాస్,ఎంపీపీ విజేందర్, జెడ్పీటిసి పత్తి నాయక్, సర్పంచు మల్లయ్య, ఎంపీడివో భారతి, తాసీల్దార్ ఫణికుమార్, ఏపీఎంలో ఈశ్వర్,శ్రీను, కిషన్, కృష్ణమూర్తి, కిరణ్, సమైక్య అధ్యక్షురాలు సృజన, నెక్కొండ, రాయపర్తి, పర్వతగిరి, సంగం మండలాల సిబ్బంది పాల్గొన్నారు.






## రైతులకు రుణాల మంజూరు వేగవంతం చేయాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** రైతులకు పంట రుణాలు వేగవంతం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం డిసిసి, డీఎల్ఆర్‌సి సమావేశం బ్యాంకు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట రుణమాఫీ కింద 2018 లో 2509 మంది రైతులకు 124.44 కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని అన్నారు. అర్హులైన రైతులందరికి వెంటనే రుణాలు రెన్యూవల్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు రూ. లక్ష లోపు వారిలో కొంత మందికి మాఫీ అందలేదని, అలాంటి వారందరకి త్వరలో మాఫీ అందేలా చర యలు తీసుకోవాలని తెలిపారు. రెమిటెడ్, ఎలిజిబిలిటి లిస్ట్ వేరువేరుగా బ్యాంకర్లు మండల వ్యవసాయాధికారులకు అందించాలని సూచించారు. పంట రుణ మాఫీ కోసం ప్రతి బ్యాంకుకు ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని, మాఫీలో ఎదురయ్యే సమస్యల పరిష్కరించే దిశగా వ్యవసాయాధికారుల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం రాజ్ కుమార్, చీఫ్ మేనేజర్ ఎస్‌బిఐ, ఆర్బీఐ వరంగల్ దుర్గ ప్రసాద్, నాబార్డు ఎజీఎం వరంగల్ క్లస్టర్ చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్, ఏపిఓ వసంతరావు, ఎస్సీ కార్పోరేషన్ ఇడి తుల రవి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, పశుసంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, జి.ఎం పరిశ్రమల శాఖ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం సమాజానికి సౌభాగ్యం : కలెక్టర్



**మంగపేట సెప్టెంబర్12 ,ప్రభాతవార్త** మహిళామనుల ఆరోగ్యం స్వంత ఇంటికే కాదు సమాజానికి సైతం అత్యంత సౌభాగ్యమని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళా ప్రోగ్రాం ప్రత్యేక హెల్త్ క్యాంపు, శాశ్వత క్యాంపును జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రతీ మంగళవారం మహిళల ఆరోగ్యంపై అవగాహణా కార్యక్రమాలు, ప్రత్యేక పరీక్షలు ఉచిత చికిత్సలు నిర్వహించేందకు గాను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలె రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రత్యేక పీహెచ్‌సీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో బాగంగానే మండల ంలోని మహిళల కోసం ఈప్రత్యేక స్కానింగ్ క్యాంపు కార్యాలయం మంగళవారం రోజు ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. వివిధ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న లేదా పలు ముందస్తు ఆరోగ్య సమస్యల కోసం ఆరోగ్య భద్రతా విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన యుక్త వయస్సు నుండి వృద్దాప్యం వరకు ప్రతీ మంగళవారం ఈకేంద్రంలో మహిళా వైద్య నిపుణులచే వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించు కోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో ములుగు జిల్లా వైద్యాధికారి ఆలం అప్పయ్య, మండల ప్రత్యేకాధికారి తుల రవి, ఇంచార్జి ఎంపీడిఓ ఆలేటి సుదర్శన్, మండల వైద్య అధికారులు అల్లె నాగేష్, డాక్టర్ వైశాలి, డాక్టర్ స్వప్నిత, డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్‌రావు, ఆర్ఐ కుమారస్వామి, వైద్య ఆరోగ్య సిబ్బంది పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.